పెన్ పవర్
తెలంగాణ రౌండప్




# ‘ఫ్లెమింగో రెస్టో’లో... 80 శాతం అక్రమ నిర్మాణాలే..?




## అక్రమ కట్టడాలపై..! నల్లా ప్రసాద్ గౌడ్ సంచలన ఫిర్యాదులు..!

చెవిటివారి ముందు శంఖం ఊదినా..! దుండిగల్ సర్కిల్-59 సిఎంసి అధికారులకు ఫిర్యాదులు చేసినా..! పెద్ద తేడా ఏమీ ఉండదు.. ముఖ్యంగా ‘ఆర్టీఐ’ దరఖాస్తులను ‘హేళన’ చేయడంలో బహుశా దుండిగల్ సర్కిల్-59 రాష్ట్రంలోనే ముందంజలో ఉంటుంది అనడంలో ‘అతిశయోక్తి’ కాదంటూ, పలువురు వ్యంగ్య ఆరోపణలు చేస్తున్నారు.. చట్టాలను అమలు చేయడం కంటే, నిర్వీర్యం చేయడానికే దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు ప్రథమ ప్రాధాన్యత ఇస్తారనే విమర్శలు కూడా లేకపోలేదు.. అదేంటో కానీ టిజి-బిపాస్ చట్టాలు అమలు చేయలేని ఈ సర్కిల్-59 అధికారులు..! తెలంగాణ హైకోర్టు ఆదేశాలను జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ‘సర్క్యులర్’ జారీచేసినా పట్టించుకోని దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు.. సహచట్టం ద్వారా సమాచారం కోరితే మాత్రం, ఏం ప్రయోజనం..? ఏం ఒరగబెడతారు..? “సుప్రీంకోర్టు ఉత్తర్వులు” ఉన్నాయని, థర్డ్ పార్టీకి సమాచారం ఇవ్వకూడదనే సాకుతో అక్రమార్కులకు సహకరిస్తున్నారని గతంలోనే కాపీపేస్ట్ సమాధానాలు నిదర్శనంగా నిలిచాయి.. అక్రమ కట్టడాలపై గతేడాది (2025 మే 2న) నాటి తెలంగాణ హైకోర్టు ఆదేశాలను, ధిక్కరించి ముడుపులు స్వీకరిస్తున్నారనే ఆరోపణలు ఇప్పుడు గుప్పుమంటున్నాయి..! అందుకు వందలాది అక్రమ కట్టడాలు సజీవ సాక్ష్యంగా ఉన్నాయి.. ఇలాంటి దుండిగల్ సర్కిల్ అధికారులు “నల్లా ప్రసాద్ గౌడ్” ఫిర్యాదులకు బదులిస్తారా..? ‘ఫ్లెమింగో రెస్టో’ అక్రమ కట్టడాలపై ఇప్పటికే ఆ ‘ప్రజాప్రతినిధి’ సిఫార్సులు అధికారుల చెవిలో పడ్డాయట..! ఈ వ్యవహారంలో దాదాపుగా అధికారులకు కూడా ముడుపులు ముట్టే, ఉంటాయనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..

సిఎంసి బ్యూరో, పెన్ పవర్, జూలై 21:




-4లో

- దుండిగల్ సర్కిల్-59 సిఎంసి అధికారులకు లిఖిత పూర్వక ఫిర్యాదు..
- ‘ఆర్టీఐ’ ద్వారా సమాచారం కోరిన నల్లా ప్రసాద్..! తీవ్ర ప్రశ్నలతో మరో దరఖాస్తు..
- 80 శాతం నిర్మాణాలు అక్రమమే..! “నర్సాపూర్ హైవే”పై కొత్త షెడ్ల నిర్మాణం..!
- అటు ‘గిఫ్ట్ డీడ్’ స్థలం..ఇటు నర్సాపూర్ ‘హైవేస్థలం’లో టీస్టాల్ నిర్మాణంపై వివాదం..!
- ‘40 అడుగుల’ భారీ ‘నేమ్’ బోర్డుతో ప్రజలకు ప్రాణహాని ఉందని హెచ్చరిక..
- 36 వేల చదరపు అడుగుల్లో ఉన్న.. అక్రమ నిర్మాణాలపై ఆర్టీఐ దరఖాస్తు..
- అనుమతులు, పన్నులు, తనిఖీల వివరాలపై సమాచారం కోరిన వైనం..

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
‘ ఐదు రోజులకు ’
‘4 సెం.మీ 4 సెం.మీ’
‘మరిన్ని వివరాలకు సంప్రదించండి ’
93948 55244
షరతులు వర్తిస్తాయి

- సిద్దిపేట హోటల్‌లో కేటీఆర్‌ను కలిసిన మహేందర్ యాదవ్.. శ్రీకాంత్ యాదవ్..
- మర్యాదపూర్వకంగా కలిసి కాసేపు ఆత్మీయంగా ముచ్చట్లు..!
- మంచిర్యాల జిల్లా పర్యటనకు బయలుదేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్.
- లక్షెట్టిపేట రైతు సదస్సులో పాల్గొని, మృత రైతుల కుటుంబాలకు ఆర్థిక సాయం..

కేటీఆర్‌తో మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్,శ్రీకాంత్ యాదవ్..



# కేటీఆర్‌తో దుండిగల్ బీఆర్ఎస్ నేతల ఆత్మీయ భేటి



కేటీఆర్‌ను శాలువా కప్పిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీకాంత్ యాదవ్..

దుండిగల్, పెన్ పవర్, జూలై 21:
మంచిర్యాల జిల్లా పర్యటనకు బయలుదేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గమధ్యంలో సిద్దిపేటలోని మినర్వా హోటల్‌లో అల్పాహారం కోసం ఆగారు.. ఈ సందర్భంగా దుండిగల్‌కు చెందిన బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ బండారి మహేందర్ యాదవ్, బీఆర్ఎస్ యూత్ వింగ్ నాయకుడు శ్రీకాంత్ యాదవ్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌తో వారు కాసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. అనంతరం కేటీఆర్‌తో కలిసి ఫొటో దిగారు.. కాగా, కేటీఆర్ తన మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా మధ్యాహ్నం 12 గంటలకు లక్షెట్టిపేటలోని శ్రీ వాసవి గార్డెన్స్‌లో నిర్వహించనున్న ‘రైతు సదస్సు’లో పాల్గొంటారని. ఇటీవల మృతి చెందిన రైతుల కుటుంబాలను పరామర్శించి, వారికి ఆర్థిక సాయం అందజేయనున్నట్లు బీఆర్ఎస్ నేతలు తెలిపారు.

సర్వే నెం.325 భూ వివాదంపై..!

# రెవెన్యూ అప్పీల్..!

- చేతలు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా రెవెన్యూ యంత్రాంగం..
- అప్పుడు నిర్లక్ష్యం వహించారు..! ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారు..!



- హైకోర్టు రిజిస్ట్రీ ప్రాథమిక పరిశీలన దశలోనే ‘బాచుపల్లి’ రెవెన్యూ ఫైల్..
- నేటికీ కేసు నెంబర్ కేటాయింపు, విచారణకు లిస్ట్ కాలేదని ఆన్‌లైన్‌లో స్పష్టత..
- విలువైన ప్రభుత్వ భూమి కబ్జాలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి..
- గతనెల 20న ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో..ప్రైవేటు క్రికెట్ గ్రౌండ్ సిద్ధం..!


-5 లో

- రూ.1000 కోట్లు విలువైన ప్రభుత్వ భూమిని చేజార్చుకున్నారా..?
- గతంలో ఓ తహశీల్దార్ చేతివాటం 14 ఎకరాల ప్రభుత్వ భూమికి ఎసరు..?
- సంబంధిత ఎమ్మార్వో సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తికి ధారాదత్తంపై ఆగ్రహం..!
- 90 రోజుల్లో హైకోర్టుకు కౌంటర్ దాఖలు చేయాల్సి ఉండగా..!
- 1460 రోజులు ఆలస్యంగా కౌంటర్ దాఖలు చేశారని హైకోర్టు మొట్టికాయలు..

# 'ఫ్లెమింగో రెస్టో'లో.. 80 శాతం అక్రమ నిర్మాణాలే..?



రింగ్ రోడ్డు వద్ద 'ఫ్లెమింగో రెస్టో'లో నూతనంగా నిర్మించిన అక్రమ షెడ్డు..




ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు..

- 3 పేజి తరువాయి

దుండిగల్‌లో అక్రమ నిర్మాణాలపై ఎవరెన్ని ఫిర్యాదులు చేసినా..! పత్రికల్లో వార్తలు వచ్చినా, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు ఎవరైనా, బరితెగించి విధులు నిర్వర్తించడం సాధారణంగా మారిందని సర్వత్రా ఆగ్రహ జ్వాలలు తలెత్తుతున్నాయి.. దౌర్భాగ్యం ఏమిటంటే..!పారదర్శక విధుల కంటే, సిఫార్సులకే ప్రాధాన్యత ఇవ్వడం, అధికారుల నైజం.. "దీపం ఉన్నప్పుడే- ఇల్లు చక్కబెట్టుకోవడం " అంటే దేమరి..! 'డబ్బంటే చేదెవరికి' సినిమా పేరు కాదండి..! అధికారుల వ్యవహార శైలికి ఒదో ఉదాహరణ మాత్రమే.. ఇక అసలు విషయం "నల్లా ప్రసాద్ గౌడ్" ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి చూద్దాం.. దుండిగల్ సర్కిల్-59 సిఎంసి పరిధిలోని డీ.పోచంపల్లి గ్రామంలో అక్రమ, అనధికారిక నిర్మాణాలు విస్తృతంగా జరుగుతున్నాయని ఆరోపిస్తూ కుత్బుల్లాపూర్‌కు చెందిన 'నల్లా ప్రసాద్ గౌడ్' మున్సిపల్ అధికారులకు మంగళవారం ఫిర్యాదు చేశారు.. అదే సమయంలో సంబంధిత నిర్మాణాలు, వ్యాపార సంస్థకు సంబంధించిన అనుమతులు, పన్నులు, నిర్మాణ అనుమతులు, అక్రమ నిర్మాణాలపై జరిగిన తనిఖీల వివరాలను కోరుతూ సమాచార హక్కుచట్టం కింద దరఖాస్తు సమర్పించారు.. ఫిర్యాదులో పలు కీలక అంశాలను అసయన లేవనెత్తారు..

## అవివేకుల సిఫార్సులు..! అధికారుల అండ దండలు..

దుండిగల్ సర్కిల్ అధికారులు, కొందరు అవివేకంగా చేసే సిఫార్సులతో..! వారి ఆదాయ వనరులను సమకూర్చుకునేందుకే మొగ్గు చూపుతున్నారని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. ప్రజాప్రతినిధి సీపారులు ఉన్నాయంటే అంతే సంగతులు..! ప్రభుత్వ ఆస్తులకు, సర్కార్ ఖజానాకు శఠగోపమే..? ఇదంతా బహిరంగమే అయినప్పటికీ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళినా..? తిలాపాపం తలాపిడికెడు అన్న చందంగా తయారైందని స్థానికులు ఆరవ దన చెందుతున్నారు.. గాగిల్లాపూర్ భూదాన్ భూమిలో అక్రమ షెడ్లకు రెవెన్యూ అధికారులకు ఫోన్‌లు చేసిమరీ చర్యలకు అడ్డుకుంటున్న ఆ 'అవివేకి సిఫార్సులు'..! ఇప్పుడు 'ఫ్లెమింగో రెస్టో' అక్రమ నిర్మాణాలకు కూడా ఈ అవివేకి సిఫార్సులేనని అనధికారిక సమాచారం.. ఈ విషయంలో సిఫార్సులు ఉన్నాయని, అధికారులు నిస్సిగ్గుగా, చెపుతున్న అనధికారిక సమాచారం..

## నిబంధనలకు విరుద్ధంగా 80 శాతం నిర్మాణాలు..

ప్రస్తుతం ఉన్న అన్ని నిర్మాణాల తోపాటు కొత్తగా షెడ్ల నిర్మాణం, అదనపు నిర్మాణాలు మంజూరైన ప్లాన్‌కు అనుగుణంగా ఉన్నాయా..? ఏమైనా డీవియేషన్లు, అనధికార నిర్మాణాలు ఉంటే..! వాటిపై మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు..? జరిమానా, నోటీసులు, కూల్చివేత చర్యలు చేపట్టారా..? అనే అంశాలపై స్పష్టమైన సమాచారం కోరారు.. అలాగే ప్రాంగణం వెలుపల ఏర్పాటు చేసిన బిల్‌బోర్డులు, హోర్డింగులకు అనుమతులు ఉన్నాయా..? వాటికి సంబంధించిన హోర్డింగ్‌లకు, ప్రకటన పన్ను చెల్లించారా..? తనిఖీలు జరిగిన తేదీలు, తనిఖీ చేసిన అధికారుల వివరాలు, అందుబాటులో ఉన్న తనిఖీ నివేదికల ప్రతులను ఇవ్వాలని ప్రసాద్ గౌడ్ ఆర్టీఐ దరఖాస్తులో కోరారు.. ప్రజా రహదారులు, ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా, అనుమతులకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై తక్షణమే, సంయుక్త తనిఖీలు నిర్వహించి, అక్రమాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆయన మున్సిపల్ అధికారులను కోరారు.. అక్రమ నిర్మాణాలపై సమర్పించిన ఫిర్యాదుకు, ఆర్టీఐ దరఖాస్తుకు అధికారులు ఇచ్చే సమాధానాలపై ఇప్పుడు ఆసక్తి నెలకొంది..

## సహచట్టం కింద సమాచారం కోరిన ఫిర్యాదు దారుడు..

ఈ 'ఫ్లెమింగో రెస్టో' అక్రమ నిర్మాణాలపై ఆరోపణల నేపథ్యంలో ప్రసాద్ గౌడ్ ఆర్టీఐ చట్టం, 2005 లోని సెక్షన్ 6(1) కింద దుండిగల్ సర్కిల్-59 సిఎంసి అధికారులకు దరఖాస్తు సమర్పించారు. సంబంధిత సంస్థకు ఉన్న ట్రేడ్ లైసెన్స్ ప్రస్తుతం చెల్లుబాటులో ఉందా..? పన్నులు సక్రమంగా చెల్లిస్తున్నారా..? అనే వివరాలను కోరారు.. గత కొంతకాలంగా సంస్థ పేరును 'స్పీ ఫుడ్ కోర్టు'గా ఉండగా..! ప్రస్తుతం మరో పేరుతో నిర్వహిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని పేర్కొంటూ, నూతన ట్రేడ్ లైసెన్స్ జారీ చేశారా..? అధికారిక రికార్డుల్లో పేరు మార్పు జరిగిందా..? మార్పుకు సంబంధించిన దరఖాస్తు, అనుమతి వివరాల ప్రతులు ఇవ్వాలని కోరారు.. సంబంధిత ఫుడ్ కోర్ట్ "ఫ్లెమింగో రెస్టో" ప్రాంతంలో సుమారు 36 వేల చదరపు అడుగుల నిర్మాణ విస్తీర్ణం ఉన్నట్లు నల్లా ప్రసాద్ గౌడ్ పేర్కొంటూ..! మొత్తం నిర్మాణ ప్రాంతం, షెడ్లు, ప్రధాన భవనం లోపల, బయట ఉన్న ఇతర నిర్మాణాలకు ఆస్తిపన్ను లేదా అసెస్‌మెంట్ పన్ను చెల్లిస్తున్నారా..? నిర్మాణాలన్నీ మున్సిపల్ రికార్డుల్లో అంచనా వేయబడ్డాయా..? అనే వివరాలను ఆర్టీఐ ద్వారా కోరారు.. అనుమతులు ఉన్నాయా..? అక్రమ నిర్మాణాలపై చర్యలేంటి..?సంబంధిత సంస్థకు మంజూరైన బిల్డింగ్ ప్లాన్, నిర్మాణ అనుమతుల ప్రతులను ఇవ్వాలని దరఖాస్తులో కోరారు..

## ఫిర్యాదులో పేర్కొన్న సంచలన ఆరోపణలు..

దుండిగల్ సర్కిల్-59 పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో నిర్మించిన 'ఫ్లెమింగో రెస్టో' హోటల్‌కు సంబంధించి, సుమారు 80 శాతం నిర్మాణాలు అనుమతులకు విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించారు.. ముఖ్యంగా స్టేట్ హైవే, నర్సాపూర్ ప్రధాన రహదారిపై 'కొత్త'గా అక్రమ షెడ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు.. మున్సిపాలిటీకి 'గిఫ్ట్ డీడ్' ద్వారా అప్పగించిన స్థలంలోనూ, టీ స్టాల్ కోసం ఏర్పాటు చేసిన షెడ్‌ను అనధికారికంగా వినియోగిస్తున్నారని, అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలను విస్తరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.. అదేవిధంగా సుమారు 40 అడుగుల ఎత్తైన భారీ 'నేమ్ బోర్డు' ఏర్పాటు వల్ల రహదారిపై వెళ్ళే ప్రజలు, వాహనదారులకు ప్రమాదం పొంచి ఉందని ఆరోపించారు.. బోర్డు ఎత్తు, ఏర్పాటు చేసిన ప్రదేశం, నిర్మాణం, భద్రతపై అధికారులు తక్షణమే పరిశీలించాలని కోరారు...డీ పోచంపల్లి గ్రామంలోని ఫ్లెమింగో రెస్టో, ప్లాట్ నంబర్ 7-16, క్రికెట్ స్టేడియం పరిసరాల్లో కూడా అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు ఉన్నాయని ఫిర్యాదుదారు ఆరోపించారు..

# అతివేగంగా, పెద్ద శబ్దాలతో వాహనాలు నడుపు ప్రజలను ఇబ్బందులు పెడితే సహించం

### యువత ఆదర్శంగా ఉంటూ ప్రమాదాలకు దూరంగా ఉండాలి.

### సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ

**కోదాడ టౌన్: పెన్ పవర్:** నిబంధనలకు విరుద్ధంగా బైక్‌ల సైలెన్సర్లు మార్చి, అధిక శబ్దాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వాహనదారులపై కోదాడ పట్టణ, కోదాడ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. సైలెన్సర్ లు మార్చి అధిక శబ్దంతో పట్టణంలో ఇష్టారాజ్యంగా తిరుగుతున్న వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవడం కోసం స్పెషల్ నిర్వహించారని ఎస్పి నరసింహ తెలిపినారు, ఈ ప్రత్యేక తనిఖీల ద్వారా సీజ్ చేసిన 40 మోడిఫైడ్ సైలెన్సర్లను మంగళవారం పోలీసులు రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో జిల్లా ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. మితిమీరిన శబ్దాలు చేస్తూ ప్రజలకు, ముఖ్యంగా వృద్ధులు, రోగులు, చిన్న పిల్లలకు ఇబ్బంది కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు కంపెనీ సైలెన్సర్లను మాత్రమే వాడాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. పట్టణంలో ప్రశాంతతకు భంగం కలిగించే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని ఎస్పీ తెలిపారు. యువత ఆదర్శంగా ఉండాలి రోడ్డు ప్రమాదాలకు గురి కావద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శివ శంకర్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





నిజాంపేట్ సర్వే నెం.325 గతనెల 20న ఇలా..

# సర్వే నెం.325 భూ వివాదంపై..!

# రెవెన్యూ అప్పీల్..!




సర్వే నెంబర్ 325 ప్రభుత్వ భూమిలో ప్రైవేటు క్రికెట్ గ్రౌండ్ సిద్ధం.. తాజా చిత్రం..

- చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా రెవెన్యూ యంత్రాంగం..
- అప్పుడు నిర్లక్ష్యం వహించారు..! ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారు..!

- రూ.1000 కోట్లు విలువైన ప్రభుత్వ భూమిని చేజార్చుకున్నారా..?
- గతంలో ఓ తహశీల్దార్ చేతివాటం 14 ఎకరాల ప్రభుత్వ భూమికి ఎసరు..?
- సంబంధిత ఎమ్మార్వో సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తికి ధారాదత్తంపై ఆగ్రహం..!
- 90 రోజుల్లో హైకోర్టుకు కౌంటర్ దాఖలు చేయాల్సి ఉండగా..!
- 1460 రోజులు ఆలస్యంగా కౌంటర్ దాఖలు చేశారని హైకోర్టు మొట్టికాయలు..

- హైకోర్టు రిజిస్ట్రీ ప్రాథమిక పరిశీలన దశలోనే 'బాచుపల్లి' రెవెన్యూ ఫైల్..
- నేటికీ కేసు నెంబర్ కేటాయింపు, విచారణకు లిస్ట్ కాలేదని ఆన్‌లైన్‌లో స్పష్టత..
- విలువైన ప్రభుత్వ భూమి కబ్జాలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి..
- గతనెల 20న ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో..ప్రైవేటు క్రికెట్ గ్రౌండ్ సిద్ధం..!




చేతులు కాలాకా ఆకులు పట్టుకుంటే..! ప్రయోజనం శూన్యమేనని, బాచుపల్లి మండలం సర్వే నెం.325 ప్రభుత్వ భూమిలో నిరూపితమైంది.. గతంలో ఓ తప్పుడు అధికారి చేతివాటంతో..? సుమారు 'వెయ్యి కోట్లు' విలువైన ప్రభుత్వ భూమికి ఎసరు పెట్టారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్ 'ఫైల్' ప్రస్తుతం హైకోర్టులో స్ర్కూటినీ దశలోనే ఉందని ఆన్‌లైన్‌లో స్పష్టతను ఇస్తుంది.. రెవెన్యూ శాఖ ప్రధాన కార్యదర్శి తరపున దాఖలైన బౌూ= చీశీ.16891/2026 కేసు ఇంకా నమోదు (రిజిస్ట్రేషన్) కాలేదు. ప్రస్తుతం రీ-సబ్మిట్ చేసిన పిటిషన్ పరిశీలనలో ఉందని హైకోర్టు రికార్డులు వెల్లడిస్తున్నాయి..ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ హాజరయ్యారు. అలాగే ఆలస్యాన్ని మన్నించాలంటూ రెండు పిటిషన్లు దాఖలు చేశారు.. తీర్పు అమలును నిలిపివేయాలంటూ (సస్పెన్షన్ పిటిషన్) మరో పిటిషన్ కూడా దాఖలయ్యాయి.. అయితే ఈ మూడు మధ్యంతర పిటిషన్లు కూడా ప్రస్తుతం స్ర్కూటినీ దశలోనే ఉన్నాయి..అందువల్ల ఈకేసు ఇంకా విచారణకు రాలేదని, కోర్టు రికార్డులు స్పష్టతను ఇస్తున్నాయి.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 21:

మేడ్చల్ జిల్లా బాచుపల్లి మండలం నిజాంపేట్ సర్వే నెంబర్ 325 ప్రభుత్వ అసైన్డ్ భూమిని, అక్రమార్కులకు కట్టబెట్టడంలో, రెవెన్యూ అధికారులే కీలకపాత్ర పోషించారని, హైకోర్టు ఆర్డర్‌లో స్పష్టంగా కనిపిస్తుంది.. ఉన్నత న్యాయస్థానం ముందు కుప్పిగంతులు వేసిన రెవెన్యూ అధికారులకు కోర్టు తగిన జవాబును ఇచ్చింది.. నిజాంపేట్ సర్వే నెం.325పై భూ హక్కులకు సంబంధించి, గతంలో (2020) హైకోర్టు సంచలన తీర్పును వెలువరించింది.. ప్రస్తుతం ప్రభుత్వ భూమిలో ప్రైవేటు వ్యక్తులు క్రికెట్ గ్రౌండ్ నిర్మిస్తుంటే, అడ్డుకోలేక చోద్యం చూస్తుందని ఆకుల సతీష్ ఆరోపించారు.. గతనెల(జూన్ 20న) బాచుపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు ప్లకార్డులతో నిరసన ధర్నా చేపట్టి వినతిపత్రం అందజేసినా, పనులు పూర్తి చేయడంపై, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమేనని సతీష్ ఆరోపించారు.. 325 ప్రభుత్వ భూమి వ్యవహారంలో రెవెన్యూ అధికారులు, సరైన పత్రాలు సమర్పించాలని, వెంటనే రిజిస్ట్రీ పరిశీలన నుంచి విచారణ లిస్ట్‌కు తీసుకు రావాలని సతీష్ డిమాండ్ చేశారు.. మరోసారి సోమవారం కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు..

## అప్పుడు అలసత్వం వహించి.. ఇప్పుడు ఇబ్బందులు..

హైకోర్టు ఉత్తర్వుల అనంతరం, తహశీల్దార్ అప్పీల్ చేయడానికి చట్టం ప్రకారం 90 రోజుల గడువు మాత్రమే ఉంది.. అయితే 1,460 రోజులు గడిచినా నిర్లక్ష్యం వహించి, అక్రమార్కులకు న్యాయస్థానం కట్టబెట్టేందుకు కారణమయ్యారు.. ఆలస్యంగా చేసిన అప్పీల్‌ను స్వీకరించడం చట్టబద్ధం కాదని, ఆలస్యాన్ని మన్నించే ప్రక్రియ కూడా అధికారులు పాటించలేదని ఆనాడే హైకోర్టు పేర్కొంది.. అసలు భూములు పిఓటి చట్టంలోని అసైన్డ్ భూములుగా, నిరూపించే ఆధారాలు ప్రభుత్వం సమర్పించలేక పోయింది.. అసైన్‌మెంట్ డీడ్ కూడా కార్యాలయంలో అందుబాటులో లేదని అధికారులు స్వయంగా పేర్కొన్నట్టు కోర్టు గుర్తించింది.. అప్పట్లో రెవెన్యూ అధికారుల సహాయ సహకారాలు, నిర్లక్ష్యంతోనే ప్రభుత్వానికి వ్యతిరేకంగా, కబ్జాదారులకు అనుకూలంగా హైకోర్టు తీర్పు వెలువడిందని పలువురు అభిప్రాయపడ్డారు.. ఇప్పటికైనా 325 అసైన్డ్ భూమికి సంబంధించిన సరైన పత్రాలు సమర్పించక పోతే, కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమి చేజారిపోతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు



జూన్ 20 నుండి దర్జాగా ఇలా పనులు చేసిన ఆక్రమణ దారులు..

# తిట్టు తిట్టించు... తెలంగాణలో నయా రాజకీయం

**హైదరాబాద్, జూలై 21 పెన్ పవర్:** తెలంగాణలో రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శల స్థానాన్ని ఇప్పుడు పచ్చి బూతులు, తీవ్రమైన వ్యక్తిగత దూషణలు ఆక్రమిస్తున్నాయి. శనివారం ఉదయం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగిన నిరుద్యోగుల సదస్సు ఇందుకు తాజా ఉదాహరణగా నిలిచింది. ఈ సమావేశంలో నిరుద్యోగుల సమస్యలను పక్కనబెట్టి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లక్ష్యంగా తీవ్రస్థాయిలో తిట్లందుకున్నారు. ఇక దీనికి ప్రతిగా సాయంత్రం వేదికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం అదే స్థాయిలో విరుచుకుపడ్డారు. నువ్వెంత.. నీ బిశాదెంత.. నీ జాతెంత. నీ జాతి మా ప్రజా పాలన మీద శాపనార్థాలు పెడ్తదా. అంటూ సీఎం కౌంటర్ ఇచ్చారు.రాజకీయాల్లో విధానపరమైన విమర్శలు సహజం. కానీ, ఒకరిని మించి మరొకరు అన్నట్లుగా సాగుతున్న ఈ తిట్ల పురాణం రాను రాను పౌర సమాజానికి, సామాన్య ప్రజలకు సైతం తీవ్ర అసహ్యం కలిగిస్తోంది. నిరుద్యోగ సంగ్రామ సభ పెట్టిన కేటీఆర్ కొంత మందియువతతో మాట్లాడించారు. వారు రేవంత్ రెడ్డిపై వ్యక్తిగత బూతులు తిట్టడానికే తమ సమయం కేటాయించారు. ఇందులో మహిళలు కూడా ఉన్నారు. ఇలా ఓ ముఖ్యమంత్రిని ఉద్దేశపూర్వకంగా తిట్టించడం.. దాన్ని కేటీఆర్ ఆస్వాదించడం ఏ మాత్రం సమర్థనీయంగా లేదు.అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ తిట్ల పురాణాన్ని ఊరికే వదిలేయడం లేదు. తనపై వస్తున్న విమర్శలను, దూషణలను ఆయన అత్యంత తెలివిగా ఒక పక్కా పొలిటికల్ అస్త్రంగా మలచుకుంటున్నారు. తనను తిడుతున్న ప్రతి సందర్భాన్ని పరోక్షంగా ఒక సామాజిక అంశంగా మారుస్తూ, తెలంగాణ సమాజంలో గత పాలకుల సామాజికవర్గం పై సహజంగా ఉండే కొన్ని వర్గాల వ్యతిరేకతను మరింత పెంచడానికి వాడుకుంటున్నారు. తెలంగాణను పదేళ్లు దోచుకున్న ఒక నిర్దిష్ట జాతి శక్తులు.. ఇప్పుడు పేదల ప్రజా పాలనపై శాపనార్థాలు పెడుతున్నాయి అనే నేరేటివ్‌ను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం ద్వారా సెంటిమెంట్‌ను రగిల్చే వ్యూహాన్ని రేవంత్ అమలు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది.ఈ జాతి, జాతెంత అనే వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో భిన్నమైన చర్చ నడుస్తోంది. రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్ కుటుంబ సామాజికవర్గాన్ని టార్గెట్ చేశారని బీఆర్ఎస్ శ్రేణులు మండిపడుతుంటే.. గతంలో కేసీఆర్, కేటీఆర్ ప్రతిపక్ష నేతలను లఫంగి, సన్నాసి అంటూ సంబోధించినప్పుడు లేని సంస్కారం ఇప్పుడెందుకు గుర్తుకొచ్చిందని కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్ కౌంటర్లు ఇస్తున్నారు. ఈ సోషల్ మీడియా వార్‌తో రాష్ట్రంలో పొలిటికల్ డిస్కషన్ పూర్తిగా పక్కదారి పట్టి, కేవలం కుల సమీకరణాలు, ఈగో క్లాషెస్ చుట్టూనే తిరుగుతోంది. ఇది ఆ పార్టీలకు ఎలాంటి మేలు చేయదు. మౌన రాజకీయాలు చేస్తున్న మల్లారెడ్డితెలంగాణ రాజకీయాల్లో సీనియర్ నేత, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని లక్ష్యంగా చేసుకుని సొంత పార్టీ సోషల్ మీడియా విభాగాలు ఒక్కసారిగా దాడికి దిగడం ఇప్పుడు రాష్ట్ర పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రజాకవి అందెశ్రీకి సంబంధించిన ఒక అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి మల్లారెడ్డి ఒకే వేదికను పంచుకున్నారు. ఆ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి వేదికపైనుంచే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో రాజకీయ విమర్శలు గుప్పించారు. అయితే, రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నప్పుడు పక్కనే ఉన్న మల్లారెడ్డి వాటిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదని,కనీసం నిరసన కూడా తెలపకుండా మౌనంగా ఉండిపోయారనేది గులాబీ శ్రేణుల ప్రధాన ఆగ్రహం.వాస్తవానికి, గత కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాల్లో మల్లారెడ్డి పెద్దగా చురుగ్గా వ్యవహరించడంలేదు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన పార్టీ కార్యక్రమాలకు కాస్త దూరంగానే ఉంటున్నారు. వర్తమాన రాజకీయాల్లో ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా భారీ విద్యాసంస్థలు, వ్యాపార సామ్రాజ్యాలు ఉన్ననాయకులు ఎదుర్కొనే రాజకీయ ఒత్తిళ్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏ రకమైన సమీకరణాలు, వ్యూహాలతో మల్లారెడ్డిని పార్టీలోకి చేర్చుకున్నారో..ఇప్పుడు కేంద్ర, రాష్ట్రాల్లోని అధికార పార్టీలు కూడా అదే తరహా ఒత్తిళ్లకు లేదా ఆకర్షణ మంత్రాలకు పాల్పడుతున్నాయనేది బహిరంగ రహస్యం.ఇలాంటి కత్తిమీద సాము లాంటి పరిస్థితుల్లో, ఆయన పార్టీమారుతారనే ప్రచారం జరుగుతున్నప్పటికీ, సొంత పార్టీ బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఎక్కడా ఒక్క మాట కూడా మాట్లాడకుండా సైలెంట్‌గా ఉండటమే ఒక రకంగా గొప్ప విషయం. ఈ సున్నితమైన తరుణంలోమల్లారెడ్డి లాంటి సీనియర్ నేతను గుర్తించకుండా, ఆయనపై సోషల్ మీడియా ద్వారా దాడి చేయించడం వల్ల బీఆర్ఎస్‌కు ఎలాంటి రాజకీయ ప్రయోజనమూ ఉండదు. మల్లారెడ్డి కేవలం ఒక సాధారణ ఎమ్మెల్యే మాత్రమే కాదు; మేడ్చల్ నియోజకవర్గంతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని, బలమైన అనుచరగణాన్ని సంపాదించుకున్న ఒక స్టేచర్ ఉన్న లీడర్. ఆయనవ్యాపారాలు, విద్యాసంస్థల రక్షణ కోసం అధికార పక్షంతో సఖ్యతగా ఉండటం రాజకీయంగా సహజం. అంతమాత్రానికే ఆయనను బలిపశువును చేస్తూ ట్రోలింగ్ చేయడం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ.రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు. రేపటి రోజున రాజకీయ సమీకరణాలు మారి, కాంగ్రెస్ లేదా బీజేపీ కంటే బీఆర్ఎస్ పార్టీయే తమ భవిష్యత్తుకు బెటర్ అని మల్లారెడ్డి భావిస్తే..ఆయన పార్టీ మారాలనే ఆలోచనను పక్కన పెట్టి మళ్లీ గులాబీ గూటిలోనే కొనసాగే అవకాశం ఉంటుంది. అలా కాకుండా ఇప్పుడే ఆయనను టార్గెట్ చేసి దూరం చేసుకుంటే, ఆయన అధికార పార్టీ వైపుఅడుగులు వేయడానికి బీఆర్ఎస్సే స్వయంగా దారి చూపించినట్లవుతుంది. కాబట్టి, ఆవేశంతో కాకుండా ఆలోచనతో, మల్లారెడ్డి లాంటి సీనియర్ల విషయంలో వ్యూహాత్మక మౌనాన్ని ప్రదర్శించడమే బీఆర్ఎస్‌లీడర్‌షిప్‌కు మేలు చేకూరుస్తుందని అనుకోవచ్చు.

# లింక్ కెనాల్ సర్వేలను తక్షణమే రద్దు చేయాలి: మాజీ ఎంపిటిసి శీలంశెట్టి రమేష్

**గార్ల పెన్ పవర్ జులై 21:** మున్నేటిలో పుష్కలంగా నీరున్నా మహబూబాబాద్ జిల్లా గార్ల, బయ్యారం మండలాలను ఎడారిగా మారుస్తూ స్థానిక ప్రజలను వంచిస్తూ చేపడుతున్న 'మున్నేరు-పాలేరు లింక్ కెనాల్' సర్వేలను తక్షణమే రద్దు చేయాలని గార్ల మండల మాజీ ఎంపిటిసి శీలంశెట్టి రమేష్ మంగళవారం ప్రకటనలో డిమాండ్. ఈ సందర్భంగా ఆయన పెన్ పవర్ ప్రతినిధితో మాట్లాడారు. ప్రస్తుత కాలంలో మునుపెన్నడూ లేనివిధంగా 'సూపర్ ఎల్ నియో' ప్రభావం తీవ్రరూపం దాల్చుతోందని. ఈ ప్రకృతి వైపరీత్యం కారణంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడి. మహబూబాబాద్ జిల్లా పరిధిలోని గార్ల బయ్యారం మండలాలు తీవ్రమైన కరవు ఛాయల్లో చిక్కుకున్నాయని.

ఒకవైపు వానలు లేక చెరువులు, కుంటలు ఎండిపోతుంటే, మరోవైపు ఈ ప్రాంతానికి జీవనాడిగా మారాల్సిన మున్నేటిలో మాత్రం ఎలాంటి వర్షాలు లేకపోయినా ప్రస్తుతం 300 నుంచి 400 క్యూసెకల నీటి లభ్యత స్పష్టంగా ఉందన్నారు?మున్నేటిలో నీరు ప్రవహిస్తున్నప్పటికీ, స్థానిక గార్ల, బయ్యారం ప్రాంత ప్రజలకు ఆ నీటిని ఒక్క చుక్క కూడా ఇవ్వకుండా ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేస్తోందని ఇక్కడి రైతుల దాహార్తిని పట్టించుకోని పాలకులు.. ఈ ప్రాంత ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడని 'మున్నేరు-పాలేరు లింక్ కెనాల్' ప్రాజెక్ట్‌కు మాత్రం సర్వేలు చేయడం, డీపీఆర్‌లు తయారు చేయడం, బడ్జెట్ కేటాయించడం అత్యంత



దుర్మార్గమన్నారు. ఈ వినాశకర ప్రాజెక్ట్‌ను వ్యతిరేకించాల్సిన ఇల్లెందు నియోజకవర్గానికి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. ఇక్కడి రైతులు ఈ లింక్ కెనాల్ ప్రతిపాదనను అంగీకరించారంటూ రాష్ట్ర ప్రభుత్వాలకు పూర్తి అబద్ధపు, సంకుచిత నివేదికలు ఇవ్వడం దారుణాతి దారుణమన్నారు. సొంత నియోజకవర్గ రైతుల గొంతు కోస్తూ, వారి పొట్ట కొట్టేలా పాలకులకు వత్తాసు పలుకుతున్న ప్రజాప్రతినిధుల తీరు ఈ ప్రాంత ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసేలా ఉందన్నారు.

రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టి స్వార్థ రాజకీయాలు చేస్తున్న వారి వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు?. సొంత ప్రాంత ప్రజల తాగు, సాగునీటి అవసరాలను గాలికొదిలేసి, వేరే ప్రాంతాలకు నీటిని తరలించే ఈ కుట్రలను ఏ మాత్రం సహించేది లేదనిగార్ల, బయ్యారం మండలాల ప్రజల శాశ్వత నీటి భద్రత కోసం ప్రభుత్వం వెంటనే కింది చర్యలు తీసుకోవాలన్నారు.

?స్థానిక ప్రజల హక్కులను కాలరాస్తూ, మున్నేరు నీటిని అన్యాయంగా తరలించాలని చూస్తే ఊరుకునేది లేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, ఇల్లెందు స్థానిక ప్రజాప్రతినిధులు కళ్ళు తెరిచి 'మున్నేరు-పాలేరు లింక్ కెనాల్' ప్రతిపాదనలను విరమించుకోవాలని, మున్నేరు నీటిని నేరుగా గార్ల, బయ్యారం చెరువులకే మళ్లించాలని లేనిపక్షంలో గార్ల, బయ్యారం మండలాల సర్వజనులను, రైతన్నలను ఏకం చేసి చరిత్రలో ఎరుగని రీతిలో ప్రత్యక్ష ఆందోళనలు, చేపట్టి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని తీవ్రంగా హెచ్చరించారు.

# ఘనంగా ఖర్గే జన్మదిన వేడుకలు



**గార్ల పెన్ పవర్ జులై 21:** రాజ్యసభ సభ్యులు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం గార్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, తోలుత గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, అనంతరం ఈ సందర్భంగా గార్ల మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు గంగావత్ రామ్ సింగ్ నాయక్ గార్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ భానోత్ పార్వతి హతీరం నాయక్ లు మాట్లాడుతూ దేశంలో బిజెపి సృష్టిస్తున్న అరాచకాలను ఎండగడుతూ ప్రజాసేవ

పరమావధిగా తన వయసును సైతం లెక్కచేయకుండా ప్రజల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ తరపున పోరాడుతున్న మల్లికార్జున ఖర్గే ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు, ఈ వేడుకలలో గార్ల మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ మొహమ్మద్ జరీనా బేగం గోపాలపురం ఉపసర్పంచ్ ఎర్రగడ్డ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జర్పుల పృథ్వీరాజ్ నాయక్ ,భానోత్ మల్లిబాబు, మహమ్మద్ రహీం ఖాన్, కోటేష్, పటాన్ ఇమ్రాన్ ఖాన్, భూక్య అశోక్ నాయక్, కోలా కుమార్ గౌడ్, కత్తుల ప్రశాంత్, ఎల్లంకి సాయికుమార్, పత్తియా నాయక్, అంజనాపురం మత్స్య శాఖ అధ్యక్షులు చిట్టిబాబు, గార్ల, చిన్న బంజర, చిన్న కిష్టాపురం, గోపాలపురం, మర్రిగూడెం, కోట్యానాయక్ తండ బిఆర్ఎస్ తండ వివిధ గ్రామపంచాయతీల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వల్పకాలిక పంటలు సాగు చేయాలి







**గార్ల పెన్ పవర్, జూలై 21:** ఎల్ నినో ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో రైతులు స్వల్పకాలిక పంటలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు సూచించారు.గార్ల మండలం పరిధిలోని బుద్దారం గ్రామ పంచాయతీ కార్యాలయం లో మంగళవారం సర్పంచ్ బానోత్ రమేష్ అధ్యక్షతన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రామారావు మాట్లాడుతూ ఎల్ నినో పరిస్థితి వలన వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డయని అందుకు అనుగుణంగా రైతులు తక్కువ నీటి వినియోగం తో స్వల్ప కాలిక పంటలు సాగు చేయాలని వరి మాగాణులలో నీటి పరిమాణం తక్కువగా వున్నప్పుడు పెసర మినుములు కూరగాయలు చిరుదాన్యాలు సాగు చేయాలని ప్రస్తుతం రైతు వేదిక వద్ద ఎం జి జి 385 పెసర రకం విత్తనాలు రాయితీ పై అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని రైతు సోదరులు వినియోగించు కోవాలని ఈ రకం పెసర అన్ని కాలాలకు అనువుగా ఉంటుందని పల్లాకు తెగులును తట్టుకొని అధిక దిగుబడి ఇస్తుందని పంటల సాగు లో వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ

శాఖ సలహాలను పాటిస్తూ సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు అవలంభించాలని రైతులను కోరారు. అనంతరం వ్యవసాయ శాఖ ద్వారా ఆత్మనిర్భరత ప్రోగ్రాం లో రాయితీ పై ఇచ్చిన ఎం జి జి 385 రకం పెసర పంట ను క్షేత్ర స్థాయి లో రైతులతో కలిసి సందర్శించి పలు సూచనలు చేసారు.. ఈ కార్యక్రమం లో పశువైద్యాధికారి డాక్టర్ సురేష్ ఏఈఓ రాజ్యలక్ష్మి గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరు ఎస్ఐఆర్ రిటర్నింగ్ ఫారాన్ని తప్పనిసరిగా భర్తీ చేయాలి: ధరావత్ స్వామి నాయక్

**మహేశ్వరం పెన్ పవర్, జులై 21:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్-16 పరిధిలోని మీర్‌పేట్ లెనిన్ నగర్, చింతల్‌కుంట ప్రాంతాల ఓటర్లు ఎస్.ఐ.ఆర్ ప్రోగ్రామ్‌కు సంబంధించిన రిటర్నింగ్ ఫారాన్ని స్వీకరించి, వెంటనే భర్తీ చేసి సంబంధిత బీ.ఎల్.వో లేదా బీ.ఎల్.ఏ కు అందజేయాలని అధికార కాంగ్రెస్ పార్టీ బీ.ఎల్.ఏ, ఇందిరమ్మ కమిటీ ఇన్‌చార్జ్ ఉ కోఆర్డినేటర్ ధరావత్ స్వామి నాయక్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఓటరు ఈ ప్రక్రియలో ఆసక్తిగా పాల్గొని తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు.

ఇప్పటివరకు ఫారం తీసుకోని వారు వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి ఫారం తీసుకుని, ఆలస్యం చేయకుండా భర్తీ చేసి సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.



## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సహజం



**గార్ల పెన్ పవర్, జులై 21:** ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి ఒక్కరికి బదిలీ సహజమనివిధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసిన వారికి సమా జంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ వి స్వాతి అన్నారు. గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో మెడికల్ సూపరిండెంట్ గా విధులు నిర్వర్తించి రీ డిప్లమెంటులో బదిలీపై ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం గ్రామానికి వెళ్తున్న డాక్టర్ కుర్ర కొప్పుల శ్రీధర్ గౌడ్ కు వీడ్కోలు పలుకుతూ మంగళవారం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ గౌడ్ వృత్తినే దైవంగా భావిస్తూ ఉద్యోగ విధి నిర్వహణలో అంకిత భావంతో నిబద్ధతతో తమ వృత్తిని సజావుగా కొనసాగిస్తూ అందరి మన్ననలను పొందాడని ఆయన సేవలను వారు కొనియాడారు గత రెండు సంవత్సరాలుగా పనిచేసిన కాలంలో సహకరించిన సీనియర్ డాక్టర్ వి హనుమంతరావు సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ పారామెడికల్ సిబ్బంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ శానిటేషన్ సిబ్బందికి డాక్టర్ శ్రీధర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ రాణి వైద్య సిబ్బంది ఆశాలత ఉపేందర్ రజిని వెంకటరమణ స్వాతి సరిత పారామెడికల్ సిబ్బంది తిరుమల రావు అశోక్ మాధవి స్వరూప మల్లికాంబ పర్వీన్ షకీరా శానిటేషన్ సిబ్బంది దేవరాజ్ ఎల్లయ్య సింధు ఉపేందర్ చిన్ని సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన 22 ఏళ్ల పోరాటం

**మెదక్, జూలై 21 పెన్ పవర్:** ఫ్యాబ్‌సిటీ భూ నిర్వాసిత రైతుల 22 ఏళ్ల పోరాటం ఫలించింది. కందుకూరు మండలం లేమూరులోని సర్వే నంబర్ 102లో అభివృద్ధి చేసిన ప్లాట్లను కేటాయించేందుకు రెవెన్యూ, టీజీఐఐసీ అధికారులు అంగీకరించారు. ఆరుగురు సీఎంలకు విన్నవించి, ఇటీవల మూడు నెలల పాటు దీక్షలు చేసిన రైతుల సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో మార్గం సుగమమైంది. ఈ మేరకు 23 మంది సీలింగ్ పట్టాదారులకు 325 చ.గజాలు, కాస్తులో ఉన్న 148 మందికి 200 చ.గజాల చొప్పున ప్లాట్లు దక్కనున్నాయి. అయితే 38ఈ పట్టాదారుల సమస్య పరిష్కారం కావాల్సి ఉంది.ఫ్యాబ్‌సిటీ భూ నిర్వాసితుల సుదీర్ఘ పోరాటం ఎట్టకేలకు 22 సంవత్సరాల తర్వాత ఫలించింది. నిర్వాసిత రైతులకు రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం లేమూరులో ప్లాట్లు కేటాయించడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జీహెచ్ఎంసీ పరిధిలోని తుక్కుగూడ డివిజన్ పరిధిలోని రావిర్యాల, జెన్నాయిగూడ గ్రామాల్లో మొత్తం 730.17 ఎకరాల భూమిని 2003-04లో అప్పటి ప్రభుత్వం ఏపీఐఐసీ కోసం సేకరించింది. ఇందులో కొండలు, గుట్టలు ఉన్న ప్రాంతాన్ని మినహాయించి.. మిగిలిన 679.13 ఎకరాలకు పరిహారంగా జెన్నాయిగూడ వద్ద 35 ఎకరాలను అభివృద్ధి చేసి ప్లాట్ల రూపంలో కేటాయిస్తామని అప్పట్లో ప్రతిపాదించారు. అయితే.. ఆ సమయంలో కేటాయించిన ప్యాకేజీకి 38ఈ పట్టా రైతులు అంగీకరించకపోవడంతో కేటాయింపు ప్రక్రియ వాయిదా పడుతూ వచ్చింది. ఆ తర్వాత ప్రభుత్వాలు మారడంతో బాధితులకు న్యాయం జరగలేదు.ఈ సమస్య పరిష్కారం కోసం భూనిర్వాసిత రైతులు గత 22 ఏళ్లుగా విరామం లేకుండా పోరాటం చేస్తూనే ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి నేటి వరకు దాదాపు ఆరుగురు ముఖ్యమంత్రుల దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లారు. 2003లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర సీఎం చంద్రబాబును, 2006లో వైఎస్ రాజశేఖరరెడ్డిని కలిశారు. ఆ తర్వాత కొణిజేటి రోశయ్య, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిలకు వినతిపత్రాలు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ విషయాన్ని కేసీఆర్, కేటీఆర్‌ల దృష్టికి తీసుకెళ్లారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ చేపట్టే సమయంలో మళ్లీ ప్రభుత్వం మారింది. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు గత మూడు నెలలుగా రిలే నిరాహారదీక్షలు చేపట్టడం గమనార్హంఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కేఎల్ఆర్.. బాధితుల సమస్యను ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని టీజీఐఐసీ ఎండీని ఆదేశించింది. దీంతో స్పందించిన అధికారులు కందుకూరు మండలం లేమూరులోని సర్వే నంబరు 102లో ఉన్న 130 ఎకరాల అసైన్డ్ భూమిని అభివృద్ధి చేసి రైతులకు ప్లాట్లు ఇవ్వడానికి అంగీకరించారు.

## హైదరాబాద్‌లో కొత్తగా మరో 15 రిటైల్ మాల్స్..

**హైదరాబాద్, జూలై 21 పెన్ పవర్:** హైదరాబాద్‌లో రిటైల్ రంగానికి లభిస్తున్న ఆదరణతో మరో 15 కొత్త మాల్స్ ప్రారంభానికి సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం 30కి పైగా మాల్స్ ఉండగా.. కొత్తగా 6 గ్రేడ్-1, పలు గ్రేడ్-2 మాల్స్ జతకానున్నాయి. సంధ్య లులూ, ఫోరం మాల్, వంశీరామ్, బ్రూక్‌ఫీల్డ్ వంటి దిగ్గజ మాల్స్ రాబోతున్నాయి. కాగా, నిర్వహణ భారం, ఆధునిక పోటీ తట్టుకోలేక పాత మాల్స్ క్రమంగా ఆస్పత్రులు, కామర్షియల్ టవర్లుగా మారుతున్నాయి. మరోవైపు నగరంలోని అన్ని దిక్కులా మాల్స్ కల్చర్ విస్తరిస్తున్నట్లు అనరాక్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.హైదరాబాద్ మహానగరంలో రిటైల్ రంగం శరవేగంగా విస్తరిస్తోంది. మాల్స్ సంస్కృతి నగరంలో కొత్త శిఖరాలకు చేరుకుంటోంది. తాజాగా అందిన వివరాల ప్రకారం.. ఈ సంవత్సరాంతానికి లేదా వచ్చే ఏడాది నాటికి గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా కొత్తగా మరో 15 మాల్స్ ప్రారంభం కానున్నాయని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటికే నగరంలో చిన్నవి, పెద్దవి కలిపి 30కి పైగా మాల్స్ అందుబాటులో ఉన్నాయి. దేశంలోనే అత్యంత వేగంగా విస్తరిస్తున్న

నగరాల్లో హైదరాబాద్ ఒకటి అని అనరాక్ వంటి ప్రముఖ రియల్ ఎస్టేట్ పరిశోధనా సంస్థలు వెల్లడిస్తున్నాయి.ఒకప్పుడు కేవలం సెంట్రల్ హైదరాబాద్ ప్రాంతానికే పరిమితమైన మాల్స్, ఇప్పుడు నార్త్, ఈస్ట్, వెస్ట్, సౌత్ అంటూ నగర నలుమూలలకూ విస్తరించాయి. కొత్తగా రాబోతున్న వాటిలో ఆరు మాల్స్ గ్రేడ్-1 కేటగిరీకి చెందినవిగా ఉండనున్నాయి. దీంతో నగరంలో గ్రేడ్-1 మాల్స్ సంఖ్య 9 నుంచి 15కి

చేరనుంది. మరోవైపు.. కొత్తగా అత్యాధునిక మాల్స్ రూపుదిద్దుకుంటుండటంతో పాత మాల్స్ నిర్వహణ తీవ్ర భారంగా మారి తెరమరుగయ్యే పరిస్థితి నెలకొంది. కొన్ని పాత మాల్స్ ఇప్పటికే ఆస్పత్రులుగా, వాణిజ్య సముదాయాలుగా రూపాంతరం చెందుతుండగా.. మరికొన్ని మాల్స్ నిర్మాణ దశలోనే ఇతర వాణిజ్య సంస్థలుగా మారిపోతున్నాయి.నగరంలో రాబోతున్న ప్రధాన గ్రేడ్-1 మాల్స్ చూసినట్లయితే.. నార్సింగి వద్ద దేశంలోనే అతిపెద్ద మాల్స్‌లో ఒకటిగా సంధ్య లులూ మాల్ రానుంది. రాజేంద్రనగర్‌లోని ప్రెస్టీజ్ సిటీలో దాదాపు 12 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫోరం మాల్ నిర్మితమవుతోంది. గచ్చిబౌలి పరిసరాల్లో యూనిటీ మాల్, నార్సింగి వద్ద లగ్జరీ మాల్‌గా వంశీరామ్ మాల్, కోకాపేట వద్ద ఏరియా బై ఫెయిర్‌మౌంట్, కర్మాన్‌ఘాట్ వద్ద కొలీసియం మాల్ రూపుదిద్దుకుంటున్నాయి. వీటితో పాటు నానక్‌రామ్‌గూడ వద్ద ఎస్ఏఎస్ ఐ-టవర్స్ రిటైల్, రాయదుర్గంలో బ్రూక్‌ఫీల్డ్ కే రహేజా కార్ప్ మాల్, డౌన్ టౌన్ మాల్స్ అందుబాటులోకి రానున్నాయి.వీటితో పాటు మీడియం అండ్ కమ్యూనిటీ కేటగిరీ కింద రాబోతున్న గ్రేడ్-2 మాల్స్ నగరంలో రీజినల్ రిటైల్ అవసరాలను తీర్చనున్నాయి. హస్తినాపురంలో హెచ్ఎస్ఆర్ ఆర్క్ మాల్, మణికొండలో రామిరెడ్డి మాల్, బాలానగర్‌లో స్టార్ లైట్ మాల్, బండ్లగూడ పరిసరాల్లో టామ్రా మాల్ నిర్మాణంలో ఉన్నాయి. ఆధునిక సౌకర్యాలు, విశాలమైన పార్కింగ్, అంతర్జాతీయ బ్రాండ్లతో వస్తున్న ఈ కొత్త మాల్స్ రాకతో హైదరాబాద్ రిటైల్ మార్కెట్ స్వరూపమే మారిపోనుంది.

# నైరుతి రిటర్న్స్...

**హైదరాబాద్, జూలై 21, పెన్ పవర్:** ఎల్‌నీనో ప్రభావంతో కొన్ని వారాలుగా అడపాదడపా వర్షాలు తప్పా.. వరణుడి కరుణ లేదు. ఉక్కపోతతో కూడిన వాతావరణం.. రైతులలో పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో వాతావరణ శాఖ వర్షాలపై కీలక అప్డేట్ ఇచ్చింది. దేశంలో పలుచోట్ల నైరుతి రుతుపవనాలు యాక్టివ్ అయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది.. రాబోయే రోజుల్లో భారతదేశ నైరుతి రుతుపవనాలు తిరిగి బలం పుంజుకునేందుకు అవకాశం ఉండటంతో.. రాబోయే రోజుల్లో వర్షాలు కురుస్తాయని ఐఎండీ.. అంచనా వేసింది. ప్రస్తుతం.. విస్తారంగా వర్షాలు కురవడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయని.. ఆదివారం నుంచి వర్షపాతం క్రమంగా పెరిగి, వచ్చే వారం దేశంలోని పలు ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎమ్‌డి) పేర్కొంది. విడతల వారీగా కురిసే వర్షాలు నేలలో తేమను మెరుగుపరచి, పంట పెరుగుదలకు తోడ్పడి, మైదాన ప్రాంతాలంతటా నిరంతరంగా ఉన్న వేడి నుండి ఉపశమనం కలిగిస్తాయని అంచనా వేసింది.జూలై నెలలో చాలా వరకు రుతుపవనాలు బలహీనపడటానికి బంగాళాఖాతంలో బలమైన వాతావరణ వ్యవస్థలు లేకపోవడమే కారణమని చెప్పవచ్చు. తక్కువ అల్పపీడన వ్యవస్థలు ఏర్పడటంతో, తేమ రవాణా బలహీనపడి, మధ్య -- ద్వీపకల్ప భారతదేశం అంతటా సుదీర్ఘ పొడి వాతావరణం నెలకొంది. అనేక నగరాల్లో తేమ అధికంగా ఉన్నప్పటికీ, మేఘాలు ఏర్పడటం పరిమితంగా ఉండటంతో, చెప్పుకోదగ్గ వర్షపాతం లేక ప్రజలు అసౌకర్యమైన వేడిని తట్టుకోవలసి వచ్చింది. ఈ కాలంలో, వర్షపాతం ప్రధానంగా హిమాలయ ప్రాంతంలోని కొన్ని భాగాలకే పరిమితమైంది. అయితే పెద్ద వ్యవసాయ ప్రాంతాలలో సాధారణం కంటే చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. అందుబాటులో ఉన్న వర్షపాత సమాచారం ప్రకారం, ఈ నెలలో ఇప్పటివరకు భారతదేశంలో సాధారణం కంటే చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. అందువల్ల, కాలానుగుణ లోటును పూడ్చడానికి రాబోయే వర్షపాత కాలం అత్యంత కీలకం.ఆదివారం నుంచి పలు ప్రాంతాల్లో వర్షాలు విస్తృతంగా కురిసి, వారం పొడవునా మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది.. ఈశాన్య భారతదేశంలోని రాష్ట్రాలలో మొదట వర్షపాతం పెరిగే అవకాశం ఉంది.. ఆ తర్వాత ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లలో వర్షపాతం పెరుగుతుంది. ఈ వాతావరణ వ్యవస్థ భూభాగంలోకి ప్రవేశిస్తున్నందున, మధ్య, వాయువ్య భారతదేశంలోని పలు ప్రాంతాలలో కూడా మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# యూనిఫాం 50 శాతంపై సౌత్ స్టేట్స్ హ్యాపీ

**హైదరాబాద్, జూలై 21, పెన్ పవర్:** దేశంలో నియోజకవర్గాల పునర్విభజ అంశం సరికొత్త మలుపు తిరిగింది. జనాభా ప్రాతిపదికన మాత్రమే సీట్ల విభజన జరిగితే ఉత్తరాది రాష్ట్రాల సీట్లు విపరీతంగా పెరిగి, జనాభా నియంత్రణను పక్కాగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం పార్లమెంట్‌లో దారుణంగా పడిపోతుందనే భయాలు ఇన్నాళ్లూ ఉండేవి. అయితే, కేంద్ర ప్రభుత్వం తెరపైకి తెచ్చిన యూనిఫాం 50 శాతం సీట్ల పెంపు ఫార్ములా ఈ సమీకరణాలను పూర్తిగా మార్చేసింది. ఏ రాష్ట్రానికీ ఉన్న సీట్లు తగ్గకుండా, ఉన్న స్థానాలను యాభై శాతం పెంచే ఈ మధ్యేమార్గ ఫార్ములాకు దక్షిణాదిలోని ప్రధాన ప్రాంతీయ పార్టీలు లోపాయకారీగా గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో బలమైన చర్చ నడుస్తోంది.నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) పై కేంద్రం ప్రతిపాదించినట్లుగా ప్రచారం జరుగుతున్న "యూనిఫాం 50 శాతం సీట్ల పెంపు ఫార్ములా" పట్ల దక్షిణాది పార్టీలు సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తోంది.

**దక్షిణాది పార్టీల వైఖరి సానుకూలత:**
జనాభా ప్రాతిపదికన మాత్రమే డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం పడిపోతుందనే భయాలు ఉండేవి. అయితే, ఏ రాష్ట్రానికీ ఉన్న సీట్లు తగ్గకుండా, ఉన్న స్థానాలను 50% పెంచే ఈ మధ్యేమార్గ ఫార్ములాకు దక్షిణాది ప్రాంతీయ పార్టీలు లోపాయకారీగా గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.
డీఎంకే (తమిళనాడు): జనాభా ప్రాతిపదికన వెళ్తే తీవ్రంగా నష్టపోయే తమిళనాడు, ఈ ఫార్ములా వల్ల తమ సొంత రాష్ట్రంలో పొలిటికల్ స్పేస్ పెరగడమే కాకుండా పార్లమెంట్‌లో గొంతుక మరింత బలపడుతుందని భావిస్తోంది. ప్రాంతీయ ప్రయోజనాల దృష్ట్యా దీనిని తిరస్కరించాల్సిన అవసరం లేదని స్టాలిన్ ఒక అవగాహనకు వచ్చినట్లు సమాచారం.
బీఆర్ఎస్ (తెలంగాణ): పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి నిష్పత్తి దారుణంగా పడిపోనంత కాలం, ఈ 50% పెంపుదల మోడల్ వల్ల తమకు వచ్చే నష్టమేమీ లేదని భావిస్తూ సానుకూల ధోరణిలోనే ఉంది.
తమిళనాడు, తెలుగు రాష్ట్రాల సీట్ల సమీకరణాలు
ఈ ఫార్ములా ప్రకారం మూడు రాష్ట్రాలలో సీట్ల సంఖ్య గణనీయంగా పెరగనుంది. దీనివల్ల ఎక్కువ మంది అభ్యర్థులకు అవకాశం లభించడంతో పాటు రాజకీయ పునరేకీకరణకు క్షేత్రస్థాయిలో మార్గం సుగమం అవుతుంది.రాష్ట్రాల వారీగా మారబోయే సీట్ల అంచనాలు:రాష్ట్రంప్రస్తుత లోక్‌సభ సీట్లు50% ఫార్ములా ప్రకారం పెరిగే సీట్లు (అంచనా)

| | | |
|---|---|---|
| తమిళనాడు | 39 | 59 |
| ఆంధ్రప్రదేశ్ | 25 | 37 - 38 |
| తెలంగాణ | 17 | 25 - 26 |

రాష్ట్రాలకు వచ్చే అదనపు సీట్లను, కేంద్ర నిధుల వాటాలను కోల్పోకూడదనే ఆర్థిక కోణంతో పాటు, ప్రాంతీయ అస్తిత్వం దెబ్బతినకుండా పార్లమెంట్‌లో బలం పెరుగుతుండటంతో డీఎంకే, బీఆర్ఎస్, టీడీపీ, వైఎస్సార్‌సీపీ సహా దాదాపు అన్ని పార్టీలు ఈ కొత్త పొలిటికల్ రియాలిటీని స్వీకరించే దిశగానే అడుగులు వేస్తున్నాయి.

# నీతి అయోగ్ ర్యాంకింగ్ లో ఏపీ టాప్

**న్యూఢిల్లీ, జూలై 21 పెన్ పవర్:** నీతి ఆయోగ్ ఇటీవల విడుదల చేసిన ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీ ఇండెక్స్ (ఐఎఫ్ఐ) రాష్ట్రాల పెట్టుబడి వాతావరణాన్ని మరింత విస్తృతంగా అంచనా వేసే కొత్త సాధనం. గతంలో కేంద్రం నిర్వహించిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్స్‌తో పోలిస్తే ఇది 84 అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది. అనుమతుల వేగం, వ్యాపార వాతావరణం, ఆర్థిక ఆరోగ్యం వంటి అంశాలు ఇందులో కీలకం.పెద్ద రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌కు 6వ స్థానం దక్కింది. దేశవ్యాప్తంగా మొత్తం 8వ ర్యాంకు వచ్చింది. స్కోరు 48.7 శాతం. తెలంగాణకు 13వ ర్యాంకు, స్కోరు 47.3 శాతం. టాప్ పెర్ఫార్మర్ రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌కు చోటు లేదు. ఫ్రంట్ రన్నర్‌లుగా గుర్తించిన రాష్ట్రాల్లో కూడా ఏపీ లేదు. టాప్ ఐదు స్థానాల్లో వరుసగా గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, గోవా, ఒడిశా ఉన్నాయి.దేశవ్యాప్తంగా ప్రతిపాదిత పెట్టుబడుల్లో ఆంధ్రప్రదేశ్‌కు 25.3 శాతం వాటా ఉందని ప్రభుత్వం పేర్కొంటోంది. ఇది పెద్ద అచీవ్‌మెంట్‌గా చెప్పబడుతోంది. కూటమి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే కాన్సెప్ట్‌ను అమలు చేస్తూ పెట్టుబడులకు అనుకూల వాతావరణం సృష్టిస్తున్నట్లు చెబుతోంది. ఇది గతంలో టాప్ ర్యాంకులు సాధించిన ఏపీకి కొత్త గుర్తింపు తెచ్చింది. అయినప్పటికీ ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీ ఇండెక్స్‌లో టాప్ స్థానాలు దక్కకపోవడం విశ్లేషకుల్లో చర్చను రేపుతోంది.ఈ ఇండెక్స్‌లో ఆంధ్రప్రదేశ్ స్కోరు ప్రభావితం కావడానికి ప్రధానంగా ఆర్థిక ఆరోగ్యం సంబంధిత అంశాలు కారణమని విశ్లేషణలు సూచిస్తున్నాయి. అధికారికంగా రూ. 6.36 లక్షల కోట్ల అప్పు ఉండగా, అనధికారిక అప్పులు సుమారు 4 లక్షల కోట్లు ఉన్నాయి. మొత్తం అప్పు భారం రూ. 10 లక్షల కోట్ల స్థాయికి చేరుకుంది. 2019 నుంచి సంక్షేమ కార్యక్రమాలపై భారీగా ఖర్చు పెరగడం వల్ల ఆర్థిక వెసులుబాటు తగ్గింది. దీంతో వారం వారం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది ఇండెక్స్‌లో ఆర్థిక ఆరోగ్యం సంబంధిత స్కోరును ప్రభావితం చేసింది. బిజినెస్ క్లైమేట్ సబ్--ఇండెక్స్‌లో ఏపీకి 9వ ర్యాంకు వచ్చింది. ఇందులో కూడా పెద్ద మార్పు లేదు.కొన్నేళ్లలో రాజధాని విషయంలో గందరగోళం, పరిశ్రమల విధానంలో స్థిరత్వం లోపం కూడా ర్యాంకింగ్‌ను ప్రభావితం చేశాయి. 2019కి ముందు ఉన్న కొన్ని పాలసీలు నిలిపివేయడం లేదా మార్చడం వల్ల పెట్టుబడిదారులకు నిరంతరత్వం లోపించింది. గుజరాత్, తెలంగాణ వంటి రాష్ట్రాలు పాలసీల్లో స్థిరత్వం కొనసాగించి మెరుగైన ర్యాంకులు సాధించాయి.విపక్ష వైసీపీ ఈ ర్యాంకును పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. పరిశ్రమలు పారిపోతున్నాయని, ప్రభుత్వం విఫలమైందని వాదిస్తోంది. అయితే ఇది పూర్తి చిత్రం కాదు. ప్రతిపాదిత పెట్టుబడుల్లో ఏపీకి గణనీయమైన వాటా ఉండటం, కొత్త ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై దష్టి పెట్టడం వాస్తవాలు. ర్యాంకు తగ్గడం అంటే పెట్టుబడులు రావడం ఆగిపోయిందని అర్థం కాదు.ఆర్థిక క్రమశిక్షణ పెంచడం, అనవసర ఖర్చులు తగ్గించడం, పాలసీల్లో స్థిరత్వం తీసుకురావడం ద్వారా ఏపీ త్వరలోనే టాప్ పెర్ఫార్మర్ రాష్ట్రాల జాబితాలోకి చేరవచ్చు. పెట్టుబడులు ఆకర్షించడంలో ఏపీ ఇప్పటికే ముందుంది. ఇప్పుడు అవసరం ఆ గమనాన్ని ఆర్థిక సుస్థిరతతో మిళితం చేయడం.

# గ్యాప్ కంటిన్యూస్..

**మెదక్,జూలై 21 పెన్ పవర్:** బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు వర్సెస్ కేటీఆర్ పంచాయితీ నడుస్తుంది అన్న గుసగుసలు, లీకులు కొత్తేమీ కాకపోయినా, తాజాగా రంగనాయక్ సాగర్ వద్ద జరిగిన హరీష్ రావు పాదయాత్ర మరోసారి ఆఆరోపణలకు బలం చేకూర్చినట్లైంది.కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీటిని ఎత్తిపోసి ప్రాజెక్టులు నింపాలని, కరువులో రైతన్నలకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అన్నపూర్ణ సాగర్ నుండి రంగనాయకసాగర్ వరకు మాజీ మంత్రి హరీష్ రావు పాదయాత్ర చేశారు. హరీష్ రావు పాదయాత్రకు ఏర్పాట్లు కూడా భారీగానే జరిగాయి. భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు, జెండాలతో హరీష్ పాదయాత్ర సాగింది. అయితే,వాటిలో ఎక్కడా కేటీఆర్ ఫోటో లేదు. భారీ సైజులో హరీష్ రావు, చిన్నగా కేసీఆర్ ఫోటోతో మాత్రమే కనపడ్డాయి. దీంతో ఎంత సిద్ధిపేట కేంద్రంగా పాదయాత్ర చేసినా... పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్నకేటీఆర్ ఫోటో వేయటం కనీసం ప్రోటోకాల్. బాధ్యత. కానీ, కేటీఆర్ ఫోటోను ఎందుకు పక్కనపెట్టినట్లు? కావాలనే ఇలా చేశారన్న అభిప్రాయం వినపడుతోంది.నిజానికి తాను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గారాష్ట్రంలో పాదయాత్ర చేస్తాను అని ఇప్పటికే కేటీఆర్ ప్రకటించారు. జిమ్ లో జాయిన్ అయ్యి, రాష్ట్రవ్యాప్త పాదయాత్రకు సన్నద్ధం కూడా అవుతున్నారు. ఆ మధ్య సంగారెడ్డి జిల్లా రైతాంగానికి అండగాఉండేందుకు, సంగమేశ్వర-బసవేశ్వర ప్రాజెక్టు కోసం పాదయాత్ర చేస్తానని హరీష్ రావు ప్రకటించారు. ఇప్పుడు సిద్ధిపేట జిల్లాలో ప్రాజెక్టుల వద్ద పాదయాత్ర చేస్తున్నారు. పైగా
పార్టీ జెండాల్లో ఎక్కడా కేటీఆర్‌ఫోటో లేకుండా.పార్టీలో వెనకబడకుండా ఉండేందుకే హరీష్ వర్గం ఈ పాదయాత్రలను టేకప్ చేసిందని... కావాలనే కేటీఆర్ ఫోటోను పక్కనపెట్టిందని... కృష్ణార్జునులు అని ఎంత చెప్పినా, ఆధిపత్య పోరుఎంతలా ఉందో ఇప్పుడు కనపడుతుం దని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలో కవిత కూడా పార్టీలో కొట్లాటలు, ఆధిపత్యపోరు గురించి చెప్పిన మాటలను కూడా ప్రస్తావిస్తున్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# కోడి చెరువు కబ్జా వెనుక అసలు నిజం ఇదే.. పవన్ కళ్యాణ్‌పై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్లారిటీ



**హైదరాబాద్ పెన్ పవర్:** కోడి చెరువు కబ్జా వెనుక అసలు నిజం ఇదే.. పవన్ కళ్యాణ్‌పై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్లారిటీ తెలంగాణలోని జన్వాడ ప్రాంతంలో ఉన్న 'కోడి చెరువు' కబ్జాకు గురైందంటూ.. అందులో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ప్రమేయం ఉందంటూ గత కొంతకాలంగా సోషల్ మీడియాలోనూ.. రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర స్థాయిలో ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. 'కోడి చెరువు' కబ్జాకు గురైందంటూ.. అందులో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ప్రమేయం ఉందంటూ గత కొంతకాలంగా సోషల్ మీడియాలోనూ.. రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర స్థాయిలో ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ అంశంపై నెలకొన్న అనుమానాలను, వివాదాలను పటాపంచలు చేస్తూ "హైడ్రా" కమిషనర్ ఏవీ రంగనాథ్ ఒక కీలక ప్రకటన విడుదల చేశారు. పవన్ కళ్యాణ్ కోడి చెరువును కబ్జా చేశారంటూ వస్తున్న ఆరోపణలు పూర్తి అవాస్తవాలని.. వాటిలో ఎలాంటి నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. హైడ్రా నిర్వహించిన ప్రాథమిక పరిశీలన, విచారణ నివేదికల ఆధారంగా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఈ క్రింది కీలక విషయాలను వెల్లడించారు:

**చట్టబద్ధమైన కొనుగోలు**
జన్వాడ కోడి చెరువు పరిసర ప్రాంతంలో పవన్ కళ్యాణ్‌కు కొంత భూమి ఉన్న మాట వాస్తవమేనని, అయితే ఆ భూమిని ఆయన 2014లోనే అన్ని చట్టబద్ధమైన నిబంధనలకు లోబడి కొనుగోలు చేశారని కమిషనర్ తెలిపారు. ఆ నివేదికల ప్రకారం భూమి కొనుగోలు వ్యవహారంలో ఎలాంటి అక్రమాలు జరగలేదని స్పష్టమైంది.

**చెరువు స్వరూపంలో మార్పుల్లేవు**
సదరు స్థలంలో కొన్ని ఎకరాలు ఫుల్ ట్యాంక్ లెవల్ పరిధిలోకి వస్తున్నట్లు గుర్తించినప్పటికీ పవన్ కళ్యాణ్ ఆ చెరువును ఆక్రమించడం కానీ అందులో మట్టి నింపి పూడ్చివేయడం కానీ చేయలేదని హైడ్రా పేర్కొంది. చెరువు అసలు స్వరూపం దెబ్బతినకుండా అలాగే ఉందని.. నీటి నిల్వ సామర్థ్యానికి లేదా నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించేలా ఎలాంటి నిర్మాణాలు అక్కడ చేపట్టలేదని స్పష్టం చేశారు.

**మట్టి పూడ్చింది ఇతరులే!**
చెరువులో మట్టి నింపిన అంశంపై విచారణ చేయగా అసలు నిజాలు బయటపడ్డాయి. మట్టి నింపిన చర్యలకు పవన్ కళ్యాణ్‌కు ఎలాంటి సంబంధం లేదని, చెరువు పక్కనే ఉన్న ఇతర భూయజమానులే ఈ పనికి పాల్పడినట్లు విచారణలో తేలిందని రంగనాథ్ తెలిపారు. ఈ అక్రమాలకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన వెల్లడించారు.
హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఇచ్చిన అధికారిక క్లారిటీతో కోడి చెరువు వివాదానికి తెరపడినట్లయింది. ముఖ్యంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై ఉద్దేశపూర్వకంగా జరిగిన దుష్ప్రచారానికి ఈ వ్యాఖ్యలు చెక్ పెట్టినట్లయింది. రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న ఈ అంశంలో అధికారిక విచారణ వివరాలు బయటకు రావడంతో పవన్ మద్దతుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆగస్టు 30లోగా అన్ని గురుకుల విద్యాసంస్థల తనిఖీలు పూర్తి చేయాలి

**ప్రతి ఆర్సీవో వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

**విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, కళల్లోనూ ప్రతిభను పెంపొందించాలి**

**సంక్షేమ గురుకుల విద్యాసంస్థల రీజినల్ కోఆర్డినేటింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నం దిశా నిర్దేశం**



**హైదరాబాద్ పెన్ పవర్:** మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ (MJPTBCWREIS) పరిధిలోని అన్ని గురుకుల విద్యాసంస్థలను ఈ ఏడాది ఆగస్టు 30లోగా పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, సురక్షిత వాతావరణం, మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం . బీసీ గురుకుల విద్యాసంస్థల నిర్వహణ, విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, విద్యార్థుల సంక్షేమంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.
గురుకుల విద్యాసంస్థల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని కల్పించేలా అధికారులు పనిచేయాలని,ప్రతి రీజినల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ (=జూ) వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కనీసం ఆరు గురుకుల విద్యాసంస్థలను సందర్శించాలని ఆదేశించారురు. ఆర్సీవోలు కేవలం పర్యవేక్షణకే పరిమితం కాకుండా ప్రధాన కార్యాలయం, జిల్లా యంత్రాంగం, విద్యాసంస్థల మధ్య సమన్వయం కల్పించే సంధాన కర్తలుగా వ్యవహరించాలని సూచించడం జరిగింది. సొంత భవనాలు లేని గురుకుల విద్యాసంస్థలకు భూముల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఇందుకోసం సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమావేశమై అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఏ నియోజకవర్గానికి అనుమతి పొందిన విద్యాసంస్థ అదే నియోజకవర్గ పరిధిలో భవనాలను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించి. అద్దె భవనాలకు చెల్లించే మొత్తంలో ఆరు శాతం నిధులను భవనాల మరమ్మతులకు తప్పనిసరిగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు.
వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి విద్యాసంస్థలో రెయిన్వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను సమర్థవంతంగా అమలు చేసి భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది . తల్లిదండ్రుల నుంచి వచ్చే ఫిర్యాదులు, సూచనలు, సలహాలను ఎప్పటికప్పుడు ప్రధాన కార్యాలయానికి తెలియజేసి వాటిపై సత్వర చర్యలు తీసుకోవాలని. విద్యార్థులకు పాఠ్యాంశాల్లోనే కాకుండా క్రీడలు, కళలు, వ్యక్తిత్వ వికాసం వంటి రంగాల్లోనూ ప్రోత్సాహం అందించి సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించి,ప్రతిభ గల విద్యార్థుల వివరాలు తెలియజేస్తే వారికి ప్రభుత్వం తరపున మరింత ప్రోత్సాహం అందిస్తామని తెలిసారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా సైకాలజిస్ట్ లతో అవగాహన సమావేశాలు నిర్వహించాలని ఆయన సూచించి,విద్యార్థులు శారీరక, మానసిక ఆరోగ్యంతో ఉండేలా చర్యలు తీసుకోవాలని . ఈ విద్యా సంవత్సరంలో ఎక్కడా ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరగకుండా వంటశాలలు, ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
ప్రతి నెల కనీసం 15 గురుకుల విద్యాసంస్థలను తాను, కమిషనర్, కార్యదర్శి అకస్మిక తనిఖీలు చేస్తామని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని హెచ్చరించడం జరిగింది .మూసీ గురుకుల విద్యాసంస్థకు సొంత భవనం నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని వెల్లడించడం జరిగింది . విద్యార్థులతో విస్తృతంగా మొక్కలు నాటించి వాటి సంరక్షణ బాధ్యతను కూడా వారికి అప్పగించాలని సూచించారు.

# అటవీ భూముల్లో తండావాసుల వ్యవసాయం

**గుంటూరు, జూలై 21, పెన్ పవర్:** అటవీ శాఖకు చెందిన భూములను కొందరు ఆక్రమించి, ఆ స్థలాల్లో బోర్లు వేశారు. వ్యవసాయానికి అనుకూలంగా ఉండటంతో పంటలు కూడా పండిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు అక్కడికి చేరుకుని బోర్లను పూడ్చేశారు. విషయం తెలుసుకున్న తండా వాసులు అక్కడికి చేరుకుని సిబ్బందిని నిర్బంధించి, వారి వాహనాల టైర్లలో గాలి తీసేశారు. అటవీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించడంతో సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటన మాచర్ల పరిధిలో చోటుచేసుకుంది.అటవీ చట్టాలు చాలా కఠినంగా ఉంటాయి. అటవీ భూములను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉండటంతో అవి అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు అధికారులు కూడా అదే స్థాయిలో పనిచేస్తుంటారు. అయితే, కొందరు అటవీ శాఖ భూముల్లో బోర్లు వేసి వాటిని ఆక్రమించే ప్రయత్నం చేయగా.. విషయం తెలుసుకున్న అధికారులు వాటిని పూడ్చేందుకు వెళ్లారు. అది తెలుసుకున్న తండా వాసులు బైక్‌లపై గ్యాంగ్‌ల వచ్చి అటవీశాఖ అధికారులపైనే దాడికి దిగారు. ఈ సంఘటన పల్నాడు జిల్లా మాచర్లలో చోటుచేసుకుంది.అటవీశాఖ రేంజర్ విజయలక్ష్మి కథనం మేరకు.. మారచర్ల మండలం కండ్లకుంట బీట్ పరిధిలోని రేగులవరం తండాకు చెందిన కొందరు అటవీ భూమిలో బోరు వేసి, పంటలు పండిస్తున్నారు. దీనిపై ఫిర్యాదు రావడంతో మూడు వాహనాల్లో రేంజర్ విజయలక్ష్మితో పాటు 12 మంది సిబ్బంది తండాకు వెళ్లారు. రవి నాయక్ అనే వ్యక్తి అనుమతులు లేకుండా బోరు తవ్వినట్లు గుర్తించి, అధికారులు పూడ్చేశారు.అయితే, ఆ ప్రదేశంలో ఇంకా బోర్లు వేశారన్న సమాచారంతో మరో చోట పరిశీలించేందుక అధికారులు బయల్దేరారు. అదే సమయంలో తండాకు చెందిన కొందరు బైకులపై వచ్చి అటవీశాఖ సిబ్బంది వాహనాలను అడ్డుకున్నారు. టైర్లలోని గాలి తీసి వాగ్వాదానికి దిగారు. అడ్డుకున్న సిబ్బందిపై కొందరు దాడికి కూడా పాల్పడ్డారు. ఏకంగా మూడు గంటల పాటు వారిని అక్కడ నుంచి కదలనివ్వని

పరిస్థితి.తమపై దాడి చేసి, తమను అడ్డుకున్నారంటూ అటవీ శాఖ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో విజయపురి సౌత్ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి, తండా వాసులను చెదరగొట్టి అటవీ శాఖ సిబ్బందిని క్షేమంగా తీసుకొచ్చారు. అయితే, తాము సాగు చేసుకుంటున్న భూములను అటవీ శాఖ సిబ్బంది స్వాధీనం చేసుకుంటున్నారు అంటూ తండావాసులు ఆందోళనకు దిగారు. మాచర్ల లోని అటవీ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టడంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణ ఏర్పడింది. దాంతో మాచర్ల పోలీసులు రంగంలోకి దిగి తండా వాసులకు సర్ది చెప్పి అక్కడ నుంచి పంపించారు.

# జెత్వానీ కేసు... అధికారులకు ఓ లెసన్...

## అడ్డంగా దొరికిపోయిన అధికారులు

**విజయవాడ, జూలై 21, పెన్ పవర్:** ముంబై నటి కాదంబరి జెత్వానీ ఉదంతంలో సీఐడీ దాఖలు చేసిన తాజా చార్జిషీట్ వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాజకీయ, అధికార వర్గాల్లో తీవ్ర సంచలనం రేపుతోంది. గతంలో సాంకేతిక లోపాలతో న్యాయస్థానం తిరస్కరించిన పాత చార్జిషీటును పక్కనబెట్టి, ఈసారి మరిన్ని పక్కా ఆధారాలతో సీఐడీ సరికొత్త చార్జిషీటును న్యాయస్థానం ముందు ఉంచింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత కుక్కల విద్యాసాగర్ ఇచ్చిన బ్లాక్‌మెయిల్ ఫిర్యాదు ఆధారంగానే ఈ చార్జిషీటు దాఖలైంది. జెత్వానీ తనను ఫొటోలతో బ్లాక్‌మెయిల్ చేసి దాదాపు రూ.1.32 కోట్ల మేర వసూలు చేసిందని విద్యాసాగర్ పోలీసులను ఆశ్రయించారు. అయితే, ఇక్కడ అసలు ట్విస్ట్ వారి మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలు కావు. ఒకవేళ ఆమె ట్రాప్ చేసిందా లేక విద్యాసాగరే ఆమెను లొంగదీసుకోవడానికి డబ్బులు ఇచ్చాడా అనేది వారిద్దరి వ్యక్తిగత వ్యవహారం. కానీ, ఈ కేసు ద్వారా బహిర్గతమైన అత్యంత భయంకరమైన నిజం ఏమిటంటే..అధికార పార్టీ నేత కోసం చట్టాన్ని రక్షించాల్సిన పోలీసు వ్యవస్థే ఒక మాఫియా లాగా మారిపోవడం! బాధిత నటి దగ్గర ఉన్న కీలకమైన డిజిటల్ ఆధారాలు, ఫోటోలు, చాటింగ్‌లను పూర్తిగా తుడిచిపెట్టేయడమే లక్ష్యంగా ఈ భారీ వ్యూహం పడినట్లు విచారణలో స్పష్టమవుతోంది. విద్యాసాగర్ తన ప్రైవేటు వ్యవహారాలు బయటపడకుండా కాపాడుకోవడం కోసం పోలీసు యంత్రాంగాన్ని ఒక ప్రైవేట్ సైన్యంలా వాడుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారుల స్థాయిలోనే ఇందుకు సంబంధించిన రహస్య తప్పిదాలు జరిగాయి. ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా, కనీస నిబంధనలను బేఖాతరు చేస్తూ ముంబై వెళ్లిన ఏపీ పోలీసులు.. ఆమెను, ఆమె వృద్ధులైన తల్లిదండ్రులను కిడ్నాప్ తరహాలోనే అదుపులోకి తీసుకుని విజయవాడ తరలించారు. ఆపై రోజులకు రోజులు చట్టవిరుద్ధంగా నిర్బంధించి, తీవ్రంగా శారీరక, మానసిక హింసకు గురిచేశారనే ఆరోపణలు ఖాకీల వ్యవస్థీకృత తప్పిదాలను బట్టబయలు చేశాయి. ఒక ప్రైవేట్ వ్యక్తి ప్రయోజనాల కోసం, తప్పుడు ఫిర్యాదులను సాకుగా చూపిస్తూ ఒక మహిళ పట్ల పోలీసులు ప్రదర్శించిన ఈ క్రూరమైన అత్యుత్సాహాన్ని చట్టం ఏమాత్రం క్షమించలేదు. నిందితులు ఎంతటి నేరస్థులైనా సరే, వారిని విచారించడానికి రాజ్యాంగం కొన్ని పద్ధతులను, నిబంధనలను నిర్దేశించింది. కానీ, ఈ కేసులో మూడు దశాబ్దాల సుదీర్ఘ సర్వీసు ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారులు సైతం ఒక పొలిటికల్ బ్రోకర్ మాదిరి వ్యవహరించి వ్యవస్థను భ్రష్టు పట్టించారు. కేవలం విద్యాసాగర్ గుట్టు రట్టు కాకుండా చూసేందుకు, నటిని భయభ్రాంతులకు గురిచేసి కేసును క్లోజ్ చేయాలనుకున్న ప్లాన్ ఇప్పుడు సదరు అధికారుల మెడకే చుట్టుకుంది. తప్పుడు ఆర్డర్లను గుడ్డిగా పాటిస్తే కెరీర్‌తో పాటు జైలు పాలవ్వడం ఖాయమనే హెచ్చరికను ఈ జెత్వానీ కేసు తాజా చార్జిషీట్ బలంగా నిరూపిస్తోంది.తప్పు ఎవరి వైపు ఉంటే చట్టం వారిని శిక్షిస్తుంది!ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఈ కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సీఐడీ సేకరించిన టెక్నికల్ లాగ్‌లు, ఫోన్ కాల్ డేటా, బ్యాంక్ బదిలీల రికార్డులు వంటి పక్కా సాక్ష్యాల వల్ల సస్పెండ్ అయిన ఐపీఎస్ అధికారులకు కోర్టుల నుంచి ఉపశమనం దక్కే అవకాశాలు దాదాపు లేవని న్యాయ నిపుణులు చెప్తున్నారు. వ్యక్తిగత సెటిల్‌మెంట్ల కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడి, చట్టాన్ని బలిచేసిన ఈ పోలీసు మాఫియా తీరు భవిష్యత్తులో మిగిలిన అధికారులకు ఒక పెద్ద గుణపాఠం కానుంది.

# టీడీపీ, జనసేన నేతల మధ్య టగ్ ఆఫ్ వార్ తప్పదా?



**విజయవాడ, జూలై 21,పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయం ప్రస్తుతం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల చుట్టూ తిరుగుతోంది. సార్వత్రిక ఎన్నికల్లో చారిత్రాత్మక విజయంతో కూటమి పక్షాలైన తెలుగుదేశం, జనసేన, బీజేపీలు అధికారంలోకి వచ్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం రాబోయే స్థానిక పోరు సరికొత్త సమీకరణాలను తెరపైకి తెస్తోంది.ఈ ఎన్నికల్లో అధికార కూటమికి విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దగా పోటీ ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. అసలైన పోటీ, అంతర్గత ఘర్షణ అంతా కూటమి భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జనసేన మధ్యే కేంద్రీకృతమైంది. గ్రామీణ స్థాయి అధికారం, ఉనికి కోసం ఇరు పార్టీల ద్వితీయ శ్రేణి నాయకత్వం ఒకరితో ఒకరు తలపడటానికి సిద్ధమవుతుండటంతో, లోకల్ పోల్స్ కాస్తా కూటమి అంతర్గత బల ప్రదర్శనకు వేదికగా మారే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**1. సీట్లపై ఏకాభిప్రాయం కష్టమే!**

ప్రధాన కారణం సీట్ల కేటాయింపులపై ఇరు పార్టీల అగ్రనేతల మధ్య వ్యూహాత్మక భిన్నాభిప్రాయాలు వ్యూహాత్మకంగా బయటకు రావడమే.

టీడీపీ భావన: గత అసెంబ్లీ ఎన్నికల నాటి సీట్ల పంపకాల ఫార్ములా (టీడీపీకి 85 శాతం, జనసేనకు 15 శాతం) బేస్ చేసుకుని స్థానిక సంస్థల్లోనూ ముందుకెళ్లాలని భావించింది.

జనసేన అభ్యంతరం: ఈ అసెంబ్లీ ఫార్ములా క్షేత్రస్థాయిలో అస్సలు పనిచేయదని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తేల్చేశారు. సార్వత్రిక ఎన్నికల నాటి త్యాగాలను ప్రతి ఊరిలోనూ పునరావృతం చేయలేమని, క్షేత్రస్థాయిలో తమకున్న బలాన్ని బట్టి తాము తగ్గేదే లేదంటూ జనసేన పట్టుబట్టడం కూటమి శ్రేణుల్లో ఒక్కసారిగా రాజకీయ వేడిని పుట్టించింది.

**2. క్యాడర్ బలాన్ని చాటుకునేందుకు లీడర్ల పట్టు**

ముఖ్యంగా ఉమ్మడి గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, విశాఖపట్నం, రాయలసీమలోని కొన్ని కీలక నియోజకవర్గాల పరిధిలో ఈ కోల్డ్ వార్ తీవ్ర రూపం దాల్చుతోంది.

టీడీపీ కేడర్ వాదన: గత ఐదేళ్లుగా వైఎస్సార్‌సీపీ వేధింపులను తట్టుకుని నిలబడిన స్థానిక టీడీపీ కేడర్.. "మేము ఎమ్మెల్యే సీటునే త్యాగం చేశాం, కనీసం మా ఊరి సర్పంచ్, ఎంపీటీసీ సీటు కూడా మాకు ఇవ్వకపోతే ఎలా?" అని గట్టిగా నిలదీస్తున్నారు.

జనసైనికుల డిమాండ్: కూటమి అధికారంలోకి రావడానికి తమ ఓట్లే ప్రధాన కారణమని, క్షేత్రస్థాయిలో తమ అభ్యర్థులకు మెజారిటీ స్థానాలు కేటాయించకపోతే ఊరుకునేది లేదని జనసేన ద్వితీయ శ్రేణి లీడర్లు భీష్మించుకు కూర్చున్నారు. పైస్థాయిలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మధ్య ఉన్న కెమిస్ట్రీ కిందిస్థాయి గడప దాటడం లేదనేది దీని ద్వారా స్పష్టమవుతోంది.

**3. పెరగనున్న తిరుగుబాటు అభ్యర్థుల ముప్పు**

ఈ రాజకీయం రాబోయే రోజుల్లో పలు ఆసక్తికరమైన మలుపులు తిరిగే అవకాశం ఉంది. ఎక్కడైతే అధికారికంగా సీటు దక్కదో, అక్కడ ఇరు పార్టీల ఆశావహులు రెబల్స్ అభ్యర్థులుగా బరిలోకి దిగడానికి సిద్ధమవుతున్నారు.పల్లెల్లో సర్పంచ్ స్థానం అనేది కేవలం ఒక పదవి మాత్రమే కాదు, అది గ్రామాల్లో ఒక నిర్దిష్ట సామాజిక వర్గానికి, కుటుంబానికి ఉండే ప్రతిష్టకు సంబంధించిన అంశం. అందువల్ల అగ్రనాయకత్వం ఎంత ఒత్తిడి తెచ్చినా కిందిస్థాయి లీడర్లు వెనక్కి తగ్గే పరిస్థితి కనిపించడం లేదు. ఈ అంతర్గత ఓట్ల చీలిక కొన్నిచోట్ల స్వతంత్రులకు లేదా తెరవెనుక పొంచి ఉన్న విపక్ష వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు అనూహ్యంగా లాభం చేకూర్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

**పరిష్కార మార్గాలు: సమన్వయం సాధించడం ఎలా?**

పైస్థాయి నాయకత్వం మధ్య ఉన్న సమన్వయం కింద కూడా లేకపోతే వచ్చే ఈ తీవ్రమైన సమస్యలను పరిష్కరించుకోవడానికి కూటమి అధిష్టానం సరికొత్త అస్త్రాలను ప్రయోగించాల్సి ఉంటుంది.

ఉమ్మడి కో-ఆర్డినేషన్ కమిటీలు: కేవలం నోటి మాటలతో కాకుండా, జిల్లాల వారీగా, నియోజకవర్గాల వారీగా ఇరు పార్టీల కీలక నేతలతో కమిటీలను ఏర్పాటు చేయాలి.

ఫ్రెండ్లీ కాంటెస్ట్ : ఎక్కడైతే ఇరు పార్టీలు బలంగా ఉన్నాయో, అక్కడ ఏకాభిప్రాయం కుదరకపోతే.. ఆయా గ్రామాల్లో స్నేహపూర్వక పోటీకి అనుమతించడం.

సీట్ల సమతుల్యత: ఒక పార్టీకి సర్పంచ్ స్థానం ఇస్తే, మరో పార్టీకి ఎంపీటీసీ ఇచ్చేలా సమతుల్యత పాటించడం ఏకైక మార్గంగా కనిపిస్తోంది.

మొత్తానికి ఈ స్థానిక సంస్థల ఎన్నికలు కూటమి ప్రభుత్వ ప్రజాదరణకు మాత్రమే కాదు, వారి అంతర్గత బంధానికి కూడా ఒక పెద్ద అగ్నిపరీక్ష. పైస్థాయిలో ఉన్న దోస్తీని క్షేత్రస్థాయి సమన్వయం ద్వారా పల్లెల్లోకి తీసుకెళ్లడంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఎంతవరకు సఫలమవుతారనే దానిపైనే కూటమి భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. తమ సొంత అహంకారాలు, ఈక్వేషన్ల వల్ల పొత్తుల రొంపిలో తమ్ముళ్లు, సైనికులు కొట్టుకోకుండా చూసుకోవడమే ప్రస్తుతం కూటమి ముందున్న అసలైన టాస్క్.

=

# 20 జిల్లాల్లో డేంజర్ బెల్స్...

**కర్నూలు జూలై 21 పెన్ పవర్:** ఏపీలో తీవ్ర వర్షాభావం నెలకొంది. కనీస స్థాయిలో కూడా వర్షాలు పడడం లేదు. ఆకాశం మేఘావృతం అవుతుందే తప్ప వరుణుడు మాత్రం దోబూచులాడుతున్నాడు. దీంతో ఏపీలో లోటు వర్షపాతం 35 శాతానికి పెరిగింది. మొత్తం 28 జిల్లాలకు గాను.. దాదాపు 20 జిల్లాల్లో అత్యల్ప వర్షపాతం నమోదైనట్లు భారత వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. జూన్ 1 నుంచి జూలై 17 మధ్య సాధారణ వర్షపాతం 162.6 మిల్లీమీటర్లు కాగా.. రాష్ట్రంలో 106.3ఎ వర్షపాతం మాత్రమే నమోదు అయినట్లు భారత వాతావరణ శాఖ చెబుతోంది.కోస్తాంధ్ర ప్రాంతానికి సంబంధించి గుంటూరు, పల్నాడు, విజయనగరం జిల్లాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయింది.రాయలసీమకు సంబంధించి అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలో కూడా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయింది. అయితే ఈ జిల్లాలను మినహాయించి మిగతా జిల్లాల్లో అయితే భారీ లోటు వర్షపాతం నమోదు అయింది.పశ్చిమగోదావరి, అన్నమయ్య, యానం జిల్లాల్లో 60 శాతం లోటు వర్షపాతం నమోదు అయింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 50% కంటే ఎక్కువ లోటు నమోదయింది. తిరుపతి, కడప, బాపట్ల, తూర్పుగోదావరి, పార్వతీపురం మన్యం, ప్రకాశం జిల్లాల్లో 40% కంటే ఎక్కువ వర్షపాతం లోటు నమోదయింది. ఒక్క అనంతపురం జిల్లాలో మాత్రమే సాధారణ స్థాయికి సమానమైన 95.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.జూన్ 1 నుంచి జూలై 17 వరకు సాధారణ వర్షపాతం ఏపీలో 192.7 ఎ కాగా.. 35 శాతం లోటుతో 126 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. రాయలసీమకు సంబంధించి సాధారణంగా కురవాల్సిన 119.9 మిల్లీమీటర్ల వర్షపాతానికి బదులు.. 83.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

# డిజిటల్ లూప్‌లో వైసీపీ - రాజకీయాల్లో రాత మారుతుందా?

**విజయవాడ, జూలై 21 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గత సార్వత్రిక ఎన్నికల ఓటమి తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వ్యూహాలు ఇప్పుడు సరికొత్త చర్చకు దారితీశాయి. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల పూర్తిగా డిజిటల్ పాలిటిక్స్ వైపే మొగ్గు చూపుతున్నట్లు స్పష్టమవుతోంది. సొంత యాప్స్, టెక్నాలజీతో మన రాత మారిపోతుంది, కేడర్ అంతా డిజిటల్ వేదికలపై యాక్టివ్ కావాలి అని జగన్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం.. క్షేత్రస్థాయి రాజకీయాలను విస్మరించి క్యాడర్‌ను మభ్యపెట్టడమేనా అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల నుండి వస్తున్నాయి. కేవలం డిజిటల్ ప్రచారం, సొంత యాప్‌ల సృష్టి ద్వారా ఒక ప్రాంతీయ పార్టీ ప్రతిపక్ష హోదాలో ఎంతవరకు మైలేజ్ సాధించగలదనే అంశంపై భిన్నాభిప్రాయాలువ్యక్తమవుతున్నాయి. ఆధునిక రాజకీయాల్లో సోషల్ మీడియా, డిజిటల్ ప్రచారాల ప్రాధాన్యత పెరిగిన మాట వాస్తవమే. అయితే, వైఎస్సార్‌సీపీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఎక్స్‌టర్నల్ ప్లాట్‌ఫారమ్‌లలో వారి కంటెంట్‌కు ఆశించిన స్థాయిలో రీచ్ రాకపోవడం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు, కఠిన నిబంధనల కారణంగా పాత తరహా ప్రచారం నెమ్మదించింది. సాంప్రదాయ సోషల్ మీడియా సంస్థలు మన కంటెంట్‌ను నియంత్రించలేవని చెప్తూ.. పార్టీ కోసం ప్రత్యేకంగా సొంత యాప్‌లు, ఇన్-హౌస్ కమ్యూనికేషన్ టూల్స్ క్రియేట్ చేయడంపై జగన్ ఫోకస్ పెట్టారు. కానీ, ఈ డిజిటల్ గోడల మధ్య జరిగే ప్రచారం కేవలం సొంత డబ్బా లాగా మారి, కేవలం వైఎస్సార్‌సీపీ అభిమానులకే పరిమితం అవుతుందే తప్ప, తటస్థ ఓటర్లలోకి చొచ్చుకెళ్లే అవకాశం చాలా తక్కువని అభిప్రాయపడుతున్నారు.రాజకీయాల్లో డిజిటల్ ప్రచారం అనేది ఎప్పుడూ క్షేత్రస్థాయి పోరాటాలకు ఒక సపోర్టింగ్ టూల్ మాత్రమే కావాలి కానీ, అదే ప్రధాన ప్రత్యామ్నాయం కాలేదు. వైఎస్ జగన్ గతంలో అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం సుదీర్ఘమైన పాదయాత్ర, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావడం. కానీ, ప్రస్తుత ప్రతిపక్ష హోదాలో వైఎస్సార్‌సీపీ రాజకీయాలు ఇంకా రోడ్ల మీదికి, ప్రజల మధ్యకు చేరడం లేదనేది బహిరంగ రహస్యం. ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో లాఠీ దెబ్బలు తింటూ, జైళ్లకు వెళ్తూ ధర్నాలు చేయకుండా.. కేవలం ఏసీ రూముల్లో కూర్చుని ట్వీట్లు , ప్రెస్ మీట్లు, యాప్‌లలో అప్‌డేట్లకు పరిమితం కావడం వల్ల మైలేజ్ రావడం కష్టమని సోషల్ మీడియా ట్రెండ్స్ చెబుతున్నాయి.ఈ డిజిటల్ పాలిటిక్స్ వల్ల క్యాడర్ అంతర్గతంగా ఒక తప్పుడు భరోసాలో ఉండిపోయే ప్రమాదం ఉంది. యాప్‌లలో బటన్ నొక్కితే ప్రచారం జరిగిపోతుంది.. రాత మారిపోతుంది అని అధినేత చెప్పడం వల్ల.. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిలబడే సాధారణ కార్యకర్తల్లో కదలిక తగ్గుతుంది. ప్రతిపక్షంలో ఉన్న పార్టీ ప్రజల కోసం రోడ్లపైకి వచ్చి పోరాడనప్పుడు, ప్రజల్లో ఆ పార్టీపై నమ్మకం సడలుతుంది. డిజిటల్ స్క్రీన్లపై కనిపించే గ్రాఫిక్స్, హాష్‌ట్యాగ్‌లు ఓట్లుగా మారవనే చేదు నిజం 2024 ఎన్నికల్లోనే స్పష్టమైంది. జనాల్లోకి వెళ్లకుండా కేవలం డిజిటల్ పోరాటాలకే ప్రాధాన్యత ఇస్తే.. అది కేవలం పార్టీ శ్రేణులను తాత్కాలికంగా మభ్యపెట్టడానికే ఉపయోగపడుతుంది.డిజిటల్ మీడియా ద్వారా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సులువే కానీ, నేరుగా ప్రజల కష్టాల్లో భాగస్వామ్యం కాకపోతే ఆ మైలేజ్ వల్ల లాభం శూన్యం. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎప్పుడూ తమ కోసం రోడ్డుపై నిలబడే నాయకుడినే గుర్తిస్తారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నేతలు సైతం ఫీల్డ్ వదిలేసి కేవలం ప్రెస్ మీట్లకే పరిమితం కావడం పార్టీ గ్రాఫ్‌ను మరింత దెబ్బతీస్తోంది. కొత్త యాప్‌ల ద్వారా కేడర్‌ను అనుసంధానించవచ్చు కానీ, అది జనాల్లోకి వెళ్లేందుకు కేవలం ఒక మార్గమే కావాలి. డిజిటల్ వ్యూహాలు పార్టీ అంతర్గత సమన్వయానికి , అర్బన్ ఓటర్లను ఆకర్షించడానికి కొంతవరకు మేలు చేయవచ్చు. కానీ ఆంధ్రప్రదేశ్ లాంటి వైవిధ్యమైన రాజకీయ వాతావరణం ఉన్న రాష్ట్రంలో సొంత యాప్స్ పాలిటిక్స్ ఓట్ల రాతను మార్చలేవు. వైఎస్సార్‌సీపీ తిరిగి పుంజుకోవాలంటే డిజిటల్ స్క్రీన్లను దాటి, ప్రజల గడప తొక్కాల్సిందే. క్షేత్రస్థాయి పోరాటాల నుంచి వచ్చే అసలైన పొలిటికల్ మైలేజ్‌కు, డిజిటల్ ప్రపంచంలో వచ్చే తాత్కాలిక వ్యూస్‌కు చాలా తేడా ఉంటుందనే విషయాన్ని గ్రహించకపోతే.. వైఎస్సార్‌సీపీ డిజిటల్ లూప్‌లోనే ఉండిపోయే ప్రమాదం ఉందన్నది రాజకీయ నిపుణుల అభిప్రాయం.

# ఫీల్డ్ టూర్లకే బాబు ప్రాధాన్యం

## కుర్రాళ్లతో పోటీ పడే ఫిట్ నెస్ సొంతం

**విజయవాడ, జూలై 21పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజకీయ ప్రస్థానాన్ని, ఆయన గత పరిపాలనా విధానాన్ని చూసిన వారికి ప్రస్తుతం ఆయన పనితీరు చూస్తున్న వారికి స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. గతంలో చంద్రబాబు అనగానే ఐటీ, కంప్యూటర్లు, పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్లు, సచివాలయంలో అర్ధరాత్రి దాటే వరకు సాగే సుదీర్ఘ సమీక్షా సమావేశాలు గుర్తొచ్చేవి. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయన తన శైలిని పూర్తిగా మార్చేసుకున్నారు. ఫైల్స్ చూసే సీఎం స్థానంలో ఇప్పుడు వారానికి రెండు, మూడు జిల్లాల్లో పర్యటిస్తూ నేరుగా జనం మధ్యకు వెళ్లే ఫీల్డ్ సీఎం గా దర్శనమిస్తున్నారు. సచివాలయం ఏసీ గదుల కంటే ప్రజాక్షేత్రమే పాలనకు అసలైన వేదిక అని ఆయన రుజువు చేస్తున్నారు.ఈ మార్పు వెనుక బలమైన వ్యూహం, అంతకంటే మిన్నగా ప్రజలతో నేరుగా మమేకం కావాలనే తపన స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేవలం విధానాల రూపకల్పనతో సరిపెట్టకుండా, క్షేత్రస్థాయిలో వాటి అమలు తీరును స్వయంగా పరిశీలించడమే లక్ష్యంగా ఆయన తన షెడ్యూల్‌ను మార్చుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా ఆర్థర్ కాటన్ బ్యారేజ్ గేట్ల పరిశీలన నుంచి రాయలసీమ లోని కుప్పం, నెల్లూరు, కడప జిల్లాల పర్యటనల వరకు.. స్వయంగా వెళ్లి పెన్షన్ల పంపిణీ చేయడం, పట్టాల పంపిణీ, స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ద్వారా పరిపాలనను ప్రజల ముంగిటకు తీసుకెళు_న్నారు. అధికారులతో సుదీర్ఘ సమీక్షలను గణనీయంగా తగ్గించి, ఆ సమయాన్ని జనం మధ్య గడపడానికి కేటాయించడం క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని సైతం పరుగులు పెట్టిస్తోంది.వయసు రీత్యా చూస్తే ఈ వయసులో ఈ తరహా సుడిగాలి పర్యటనలు చేయడం ఎవరికైనా శారీరకంగా అత్యంత శ్రమతో కూడుకున్న పని. కానీ, చంద్రబాబు శారీరక దృఢత్వం, క్రమశిక్షణతో కూడిన జీవనశైలి నేటి యువతరం రాజకీయ నేతలకు కూడా సవాలు విసిరేలా ఉన్నాయి. ఉదయం ఆరింటికే పర్యటనలు ప్రారంభించడం, ఎండనక, వాననక గంటల తరబడి జనంలో తిరగడం వెనుక ఆయన అసాధారణమైన విల్ పవర్ దాగి ఉంది. సాధారణ మనుషులకు ఊహకందని ఈ శక్తి, రాష్ట్ర భవిష్యత్తును మళ్లీ గాడిన పెట్టాలనే ఆయన తపన నుంచే పుట్టుకొచ్చిందని చెప్పవచ్చు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనతో పోల్చి చూస్తే.. ఈ వ్యత్యాసం మరింత స్పష్టంగా, కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. గతంలో ముఖ్యమంత్రి పర్యటనలు అంటే పరదాలు, బారికేడ్లు, కట్టుదిట్టమైన ఆంక్షలు, ప్రజా నిరసనలకు తావులేని మూసివేసిన సభలు గుర్తుకొచ్చేవి. అవి కూడా అసాధారణమే.కానీ నేడు చంద్రబాబు పర్యటనల్లో సామాన్యుడికి సైతం ముఖ్యమంత్రిని నేరుగా కలిసే అవకాశం లభిస్తోంది. జనం మధ్యకు నడుచుకుంటూ వెళ్తూ, వారి కష్టాలను నేరుగా వింటూ, అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు ఇస్తున్న చంద్రబాబు శైలి ఏపీ రాజకీయాల్లో సరికొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది.

# అర్థం కానీ వైసీపీ స్టాండ్...

**విజయవాడ, జూలై 21 పెన్ పవర్:** దేశంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యల మీద ఎంపీలు వాయిదా తీర్మానం ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. పైగా ఇప్పుడు పార్లమెంట్లో వర్షాకాల సమావేశాలు కూడా మొదలయ్యాయి. ప్రజలు ఎన్నుకున్న పార్లమెంట్ సభ్యులు ప్రజల సమస్యల మీద తమ వాయిస్ వినిపించవచ్చు. ప్రజల బాధలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లొచ్చు. కానీ ఈ విషయంలో వైసిపి వేరే ఆలోచన చేస్తోంది.వైసిపికి ఏపీలో 2024 ఎన్నికల్లో కేవలం 11 స్థానాలు మాత్రమే వచ్చాయి. కనీసం ప్రతిపక్ష హోదాను కూడా అక్కడ ప్రజలు ఇవ్వలేదు. ప్రతిపక్ష హోదా కోసం జగన్ అనేక సందర్భాల్లో దేబిరించారు. అయినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. చివరికి తాను అసెంబ్లీకి వెళ్లడమే మానేశారు. ప్రభుత్వాన్ని నిలదీసే అధికారం ఉన్నప్పటికీ.. ఎందుకనో జగన్ ఆ అవకాశాన్ని వినియోగించుకోలేకపోయారు. 2019 నుంచి 23 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్.. ప్రతిపక్ష టీడీపీకి ఇబ్బందికరమైన వాతావరణం కలిగించారు. కనీసం అసెంబ్లీలో మాట్లాడే స్వేచ్ఛను కూడా ఇవ్వలేకపోయారు. కర్మ రిటర్న్స్ అన్నట్టుగా.. జగన్ కు 11 స్థానాలు రావడంతో కనీసం ప్రతిపక్ష హోదాను కూడా సొంతం చేసుకోలేకపోయారుఏపీలో అసెంబ్లీకి కూడా వెళ్ళని వైసీపీ నేతలు.. పార్లమెంట్లో మాత్రం శాంతి భద్రతల మీద వాయిదా తీర్మానం ఇవ్వడం ఆశ్చర్యంగా ఉంది. వైసీపీ ఎంపీ గురుమూర్తి పార్లమెంటులో ఈ తీర్మానాన్ని ఇచ్చారు. పార్లమెంట్ రూల్ ఆఫ్ బుక్ గురించి అవగాహన ఉన్న ఎవరికైనా సరే ఈ తీర్మానం గురించి వెంటనే ఒక క్లారిటీ వస్తుంది. ఎందుకంటే ఈ తీర్మానం మొదటి క్షణంలోనే విరిగిపోతూ ఉంటుంది. అయినప్పటికీ తాము ఢిల్లీ స్థాయిలో పోరాడుతున్నామని వైసీపీ నేతలు చెప్పడానికి అవకాశం ఉంటుంది. సొంత ఛానల్లో డబ్బాలు కొట్టుకోవడానికి సందర్భం ఉంటుంది.ఇక్కడ వైసిపి నేతలకు తెలియంది ఏంటంటే.. శాంతిభద్రతల వ్యవహారం పూర్తిగా రాష్ట్రాల పరిధిలో ఉంటుంది. భారత రాజ్యాంగం కూడా ఇదే చెబుతోంది. శాంతిభద్రతలను గురించి చర్చించడానికి.. ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడానికి అక్కడి ప్రజాప్రతినిధులు ఉంటారు. ఒకవేళ శాంతి భద్రతల విషయంలో ఇబ్బందులు ఎదురవుతుంటే బాధ్యతాయుతమైన ప్రతిపక్షం ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీయాలి.. ఆధారాలతో సహా కడిగిపారేయాలి. ఆ దమ్ము లేని వైసిపి అసెంబ్లీకి రావడం లేదు. ఏదో గుంపులో గోవిందం లాగా శాంతిభద్రతల వ్యవహారం మీద పార్లమెంట్లో తీర్మానం ఇచ్చింది.ఏపీ అసెంబ్లీలో 11మంది మాత్రమే ఉన్నారు కాబట్టి వైసిపి నేతలకు మైక్ దొరికే అవకాశం లేదు. ఒకవేళ దొరికితే మాట్లాడే దమ్ము వారి దగ్గర లేదు. ఒకవేళ మాట్లాడినా కూటమి ఎమ్మెల్యేలు లెక్కలతో సహా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# ఇక సోషల్ మీడియాలోనూ అంటుకున్న 'కాక్రోచ్' యుద్ధం



నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) పరీక్షలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులు చేపట్టిన భారీ నిరసన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సోమవారం విద్యార్థులు నిర్వహించిన ర్యాలీని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్ ప్రయోగించడం దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో పలువురు విద్యార్థులు గాయపడటంతో కేంద్ర ప్రభుత్వం.. ప్రధాని నరేంద్ర మోదీ తీరుపై యువత నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

**భారీ వర్షాన్ని సైతం లెక్కచేయక సాగిన పోరాటం**

నీట్ పరీక్ష నిర్వహణలో పారదర్శకత లోపించిందని.. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని ఆరోపిస్తూ వేలాది మంది విద్యార్థులు ఢిల్లీ వీధుల్లోకి వచ్చారు. కేంద్ర ప్రభుత్వం తమ విజ్ఞప్తులను పట్టించుకోవడం లేదని నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన సమయంలో ఢిల్లీలో భారీ వర్షం కురుస్తున్నప్పటికీ విద్యార్థులు వెనక్కి తగ్గకుండా తమ ఆందోళనను కొనసాగించడం విశేషం. పరిస్థితులు అదుపు తప్పుతున్నాయనే నెపంతో పోలీసులు బలప్రయోగానికి దిగి.. విద్యార్థులను చెదరగొట్టేందుకు ప్రయత్నించారు.

**సోషల్ మీడియాలో నెటిజన్ల కంటిపాపగా మారిన ఘటన**

పోలీసుల చర్యలో గాయపడిన విద్యార్థుల చిత్రాలు, వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ కావడంతో జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. ప్రభుత్వం విద్యార్థులతో నేరుగా చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాల్సింది పోయి, రక్షించాల్సిన పోలీసు బలగాలతో అణచివేయడం ఎంతవరకు సమంజసమని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. "అంతర్జాతీయ స్థాయిలో ఏ సమస్య వచ్చినా 'శాంతియుత చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యం' అని ప్రసంగాలు ఇచ్చే ప్రధాని నరేంద్ర మోదీ.. దేశ రాజధానిలో తమ హక్కుల కోసం పోరాడుతున్న స్వదేశీ విద్యార్థుల విషయంలో ఆ సూత్రాన్ని ఎందుకు విస్మరించారు?" అని సామాజిక మాధ్యమాల్లో యువత నేరుగా నిలదీస్తోంది.

**ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమంటూ విమర్శలు**

శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని పలువురు సామాజిక కార్యకర్తలు, విపక్ష ప్రజాప్రతినిధులు మండిపడుతున్నారు. తమ భవిష్యత్తు కోసం ప్రశ్నిస్తున్న యువత ఆవేదనను ఆలకించకుండా బలప్రయోగానికి దిగడం సరికాదని అభిప్రాయపడుతున్నారు.

**తాత్కాలికంగా ఆందోళనల నిలిపివేత?**

పరిస్థితులు మరింత విషమించకుండా ఉండేందుకు నిరసన నిర్వాహకులు తమ ఆందోళనను తాత్కాలికంగా వాయిదా వేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఉద్రిక్తతలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా చర్చలకు దిగే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతున్నప్పటికీ.. దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

మొత్తానికి విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ 'నీట్' వివాదం ఇప్పుడు రాజకీయంగాను, సామాజికంగాను తీవ్రరూపం దాల్చింది. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై ఎలా స్పందిస్తుందనే దానిపై విద్యార్థి లోకం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

# కలిసికట్టుగా కాపులు.. విజయవాడలో భారీ సభ..! ఏం జరుగుతోంది?



ఏపీలో రాజకీయాల పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. రాష్ట్రంలో కుల, మతాల కేంద్రంగా ఎప్పటి నుంచో రాజకీయాల జరుగుతుండగా, ప్రధానమైన కాపు నేతలు సంఘటితమవుతున్న ప్రస్తుత పరిస్థితులు ఉత్కంఠ రేపుతున్నాయి. కాపు రిజర్వేషన్ల కోసం పోరాడిన మాజీ మంత్రి ముద్రగడ ఇటీవల మరణించగా, ఆయన సంస్మరణ సభ నిర్వహణకు రాష్ట్రంలో కాపు నేతలు ఒక్కటవుతున్నారు. ఇప్పటికే రాజమండ్రిలో ఇటువంటి సమావేశం ఒకటి జరుగగా, విజయవాడలోనూ సంస్మరణ సభ నిర్వహించాలని నిర్ణయించారు. టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమా నేతృత్వంలోని నిర్వహించే సమావేశానికి వైసీపీ కీలక నేత, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు హాజరవుతానని ప్రకటించడం హాట్ టాపిక్ అవుతోంది.


రాష్ట్రంలో కాపు నేతలు సంఘటితమయ్యేలా కొద్దికాలంగా పరిణామాలు వేగంగా మారుతున్నాయని విశ్లేషిస్తున్నారు. ప్రధానంగా కూటమి ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న కాపులలో చీలిక తెచ్చేవిధంగా విపక్షం వైసీపీ పావులు కదుపుతుండగా, తాజాగా అందుకు భిన్నమైన పరిస్థితులు చోటుచేసుకుంటుండటం చర్చనీయాంశం అవుతోంది. కొద్దిరోజుల క్రితం వైసీపీకి చెందిన మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి, ఆయన అరెస్టు తర్వాత వైసీపీలోని కాపు నేతలు అంతా ఏకమయ్యారు. ఆ తర్వాత విజయవాడలో ఒకసారి ఇటువంటి సమావేశమే నిర్వహించారు. ఇక కొద్దిరోజుల క్రితం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు స్వగ్రామమైన కోనసీమ జిల్లా రామచంద్రాపురం మండలం వెంకటాయపాలెంలో కూడా వైసీపీ కాపు నేతల సమావేశం జరిగింది.

అయితే గతంలో నిర్వహించిన సభలు, సమావేశాలు అన్నీ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించగా, ప్రస్తుతం టీడీపీ ఎమ్మెల్యే నిర్వహిస్తున్న సమావేశానికి వస్తానంటూ వైసీపీ కాపు నేత తోట త్రిమూర్తులు ప్రకటించడమే హాట్ టాపిక్ అవుతోంది. మాజీ మంత్రి ముద్రగడ సంస్మరణ సభ నిమిత్తం పార్టీలకు అతీతంగా కాపు నేతలు ఈ సమావేశానికి హాజరయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అయితే టీడీపీ ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వైసీపీ కాపు నేతలు ఈ సభకు వస్తామంటూ ప్రకటించడమే కాకుండా, పార్టీ బట్టి కులం రాదని, టీడీపీ కాపులు, వైసీపీ కాపులు అంటూ ఉండరని ఆయన వ్యాఖ్యానించడం కూడా చర్చనీయాంశం అవుతోంది. అదేసమయంలో ముద్రగడ నిష్క్రమణ తర్వాత రిజర్వేషన్ల కోసం అందరం కలిసి పోరాడుతామనే సంకేతాలు ఇస్తున్నారని వ్యాఖ్యానిస్తున్నారు.

మరోవైపు ముద్రగడ సంస్మరణ కార్యక్రమాలతో కాపు నేతలు ఏకమయ్యేలా వ్యూహరచన జరుగుతోందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సామాజికవర్గ కార్యక్రమాల విషయంలో పార్టీలకు సంబంధం లేకపోయినా, ఈ వంకతో ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలతో పట్టుబిగించాలనే ఆలోచన కూడా తెరవెనుక ఉండొచ్చని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ముద్రగడ మరణించిన తర్వాత రిజర్వేషన్ల ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లే బాధ్యత ఎవరు తీసుకుంటారనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. అయితే ఈ విషయంలో ఒక అడుగు ముందుకు వేసి కులం కోసం నాయకత్వం తీసుకునేలా ఎమ్మెల్సీ త్రిమూర్తులు చొరవ చూపుతున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. కాపు రిజర్వేషన్ల కోసం అన్నిపార్టీలతో కలిసి పోరాడతామని ఆయన చేసిన వ్యాఖ్యలు గమనిస్తే ముద్రగడ స్థానంలో కాపు ఉద్యమాన్ని చేపట్టేందుకు త్రిమూర్తులు సిద్ధమవుతున్నారా? అనే సందేహాలకు తెరలేస్తోందని అంటున్నారు. మొత్తానికి ప్రస్తుత పరిణామాలు గమనిస్తుంటే కాపు రిజర్వేషన్ల ఉద్యమం 2.0 మొదలయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అభిప్రాయపడుతున్నారు.

# డైనోసార్లను తుడిచిపెట్టేసిన గ్రహశకలం అత్యంత అరుదైనది.. రహస్యం ఛేదించిన శాస్త్రవేత్తలు!

- **6.6 కోట్ల సంవత్సరాల క్రితం భూమిని ఢీకొన్న జూ కాండ్రైట్ రకానికి చెందిన గ్రహశకలం**
- **మెక్సికోలోని యుకాటన్ తీరాన్ని ఢీకొన్న గ్రహశకలం**
- **భూమిపై ఉన్న 75 శాతం జీవజాతులు నాశనం**



సుమారు 6.6 కోట్ల సంవత్సరాల క్రితం భూమిపై నుంచి డైనోసార్ల జాతిని పూర్తిగా అంతరించిపోయేలా చేసిన గ్రహశకలం గురించిన ఒక అద్భుతమైన నిజాన్ని శాస్త్రవేత్తలు వెలికితీశారు. సౌర వ్యవస్థలోనే అత్యంత పురాతనమైన, అరుదైన 'జూ కాండ్రైట్' (జూ జష్ట్రశీఅనతీఉవ) రకానికి చెందిన అంతరిక్ష శిల వల్ల ఈ ప్రళయం సంభవించిందని అంతర్జాతీయ పరిశోధకుల బృందం గుర్తించింది. యూనివర్సిటీ ఆఫ్ బ్రిటిష్ కొలంబియా (ఖదీజ), పారిస్, బ్రస్సెల్స్, వియన్నా పరిశోధకులు నిర్వహించిన ఈ అధ్యయన వివరాలు 'సైన్స్ అడ్వాన్సెస్' పత్రికలో ప్రచురితమయ్యాయి.

ఆనాటి వినాశనం తర్వాత ఏర్పడిన పలుచని మట్టి పొరలో పదిలంగా ఉన్న నికెల్ ఐసోటోప్‌లను విశ్లేషించి శాస్త్రవేత్తలు ఈ ముగింపునకు వచ్చారు. 6.6 కోట్ల ఏళ్ల క్రితం మెక్సికోలోని యుకాటన్ తీరాన్ని సుమారు 10 కిలోమీటర్ల వెడల్పున్న గ్రహశకలం ఢీకొట్టి, భారీ 'చిక్సులబ్' బిలాన్ని ఏర్పరచడంతో పాటు భూగ్రహంపై ఉన్న 75 శాతం జీవజాతులను నాశనం చేసింది. ఈ తీవ్ర ఘాతానికి విపరీతమైన భూకంపాలు, రాకాసి సునామీలు, కార్చిచ్చులు చెలరేగగా.. వాతావరణంలోకి దట్టంగా అలముకున్న ధూళి, వాయువులు సూర్యకాంతిని కొన్నేళ్ల పాటు అడ్డుకుని భూ వాతావరణాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. తాజా పరిశోధన ప్రకారం, భూమిపై లభించే గ్రహశకలాల అవశేషాల్లో ఈ 'జూ కాండ్రైట్' రకం కేవలం 5 శాతం మాత్రమే ఉంటుంది. ఇవి గురు గ్రహం సమీపంలోని బయటి ఆస్టరాయిడ్ బెల్ట్ నుంచి లేదా సౌర వ్యవస్థ చివరి సరిహద్దుల నుంచి వచ్చి ఉండవచ్చని భావిస్తున్నారు. సాధారణంగా భావించేలా గ్రహశకలంలో ఉన్న గంధకం (సల్ఫర్) కంటే కూడా, దాని దాడి వల్ల ఆకాశంలోకి ఎగసిపడిన అతి సూక్ష్మ ధూళి కణాలే సూర్యకాంతిని పూర్తిగా కప్పివేసి వినాశనానికి ప్రధాన కారణమయ్యాయని పరిశోధకులు స్పష్టం చేశారు. విశ్వంలోనే అత్యంత అరుదైన ఒక గ్రహశకలం భూమిని ఢీకొట్టడం అప్పట్లో డైనోసార్ల దురదృష్టానికి నిదర్శనమని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

# ఇటు కాక్రోచ్ లు.. అటు రైతుల ఎంట్రీ.. ఢిల్లీలో మళ్లీ మంటపుట్టింది..



దేశ రాజధాని ఢిల్లీ మరోసారి ఆందోళనలు, నిరసనలకు వేదికగా మారుతోంది. నీట్ పరీక్ష అవకతవకలపై విద్యార్థుల 'చలో పార్లమెంట్' పిలుపు, లడఖ్ పర్యావరణ కార్యకర్త సోనం వాంగ్‌చుక్ నిరాహార దీక్షలతో ఇప్పటికే హోరెత్తిన ఢిల్లీ వీధులు.. ఇప్పుడు రైతుల రాకతో మరింత వేడెక్కాయి. ఒకవైపు విద్యార్థులు, కార్యకర్తల లొల్లి ముగియకముందే.. మరోవైపు రైతులు మళ్లీ ఉద్యమ బాట పట్టడంతో రాజధానిలో రాజకీయ వేడి పరాకాష్టకు చేరింది.

**రైతుల ఆగ్రహానికి అసలు కారణం ఏంటి?**

భారత్--అమెరికా ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం ఇప్పుడు రైతుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ ఒప్పందంలో భాగంగా తక్కువ ధరలకు, సబ్సిడీతో కూడిన అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను భారత మార్కెట్‌లోకి అనుమతించే అవకాశాలున్నాయని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనివల్ల దేశీయంగా ఉన్న చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయని.. స్థానిక మార్కెట్లు తీవ్రంగా నష్టపోతాయని వారు వాదిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఢిల్లీలోని కిసాన్ ఘాట్ వద్ద భారీ నిరసన ప్రదర్శన చేపట్టేందుకు వివిధ రైతు సంఘాలు పిలుపునిచ్చాయి.

**శంభు బార్డర్ వద్ద ఉద్రిక్తత**

ఈ పిలుపుతో పంజాబ్, హర్యానా ప్రాంతాల నుంచి వేలాది మంది రైతులు ఢిల్లీ వైపు అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా పంజాబ్-హర్యానా సరిహద్దులోని శంభు బార్డర్ వద్ద భారీ సంఖ్యలో రైతులు ప్లాట్‌ఫారమ్‌లకు చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రైతులు ఢిల్లీకి చేరుకోకుండా అడ్డుకునేందుకు పోలీసులు సరిహద్దుల్లో భారీగా బ్యారికేడ్లు, కంటైనర్లు ఏర్పాటు చేశారు. సరిహద్దు గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. దీంతో సరిహద్దుల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది.

**2020--21 నాటి ఘాటు జ్ఞాపకాలు**

ప్రస్తుత పరిణామాలు నాటి 2020--21 రైతు ఉద్యమాన్ని మళ్లీ గుర్తుచేస్తున్నాయి. అప్పట్లో కేంద్రం తీసుకొచ్చిన మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా పంజాబ్, హర్యానా రైతులు దాదాపు ఏడాది పాటు ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక నిరసనలు చేపట్టారు. ఆ సమయంలో గణతంత్ర దినోత్సవం నాడు ఎర్రకోట వద్ద జరిగిన హింసాత్మక ఘటనలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. సుదీర్ఘ పోరాటం తర్వాత కేంద్ర ప్రభుత్వం ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకున్న సంగతి తెలిసిందే.

**ప్రభుత్వం ఏం చెబుతోంది?**

తమ పోరాటం పూర్తిగా దేశీయ వ్యవసాయ రంగాన్ని.. రైతుల భవిష్యత్తును కాపాడుకోవడానికేనని, ప్రభుత్వం అమెరికా ఉత్పత్తుల దిగుమతిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. శాంతిభద్రతలకు భంగం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు స్పష్టం చేశారు. అయితే ఈ ఆందోళనల వెనుక కొన్ని విదేశీ శక్తులు లేదా స్వార్థ ప్రయోజన వర్గాల ప్రమేయం ఉందేమోనన్న కోణంలో కూడా విచారిస్తున్నట్లు సమాచారం.

మొత్తానికి వరుస నిరసనలతో ఢిల్లీ సరిహద్దులు మళ్లీ రగిలిపోతున్నాయి. మరి ఈసారి కేంద్ర ప్రభుత్వం రైతులతో చర్చలు జరిపి ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పుతుందో లేక ఈ ఉద్యమం మరింత తీవ్రరూపం దాల్చుతుందో వేచి చూడాల్సిందే..

# నెలకు 87,000 కోట్లు.. ఫిఫా వరల్డ్ కప్ 2026 ఆల్ టైమ్ వరల్డ్ రికార్డు!




ఫుట్‌బాల్ అంటే కేవలం ఒక ఆట మాత్రమే కాదు.. కోట్ల మంది ఆరాధించే ఒక ఆవేశం.. ఆ ఆవేశానికి, ఉద్వేగానికి పరాకాష్ట 'ఫిఫా వరల్డ్ కప్'. ప్రతి నాలుగేళ్లకోసారి ప్రపంచాన్ని ఊపేసే ఈ మెగా టోర్నీ కేవలం మైదానానికే పరిమితం కాకుండా ఆర్థిక వ్యవస్థలను శాసించే స్థాయి వాణిజ్య ఉత్సవంగా మారింది. తాజాగా ముగిసిన 'ఫిఫా వరల్డ్ కప్ 2026' సరికొత్త చరిత్ర సృష్టిస్తూ ప్రపంచ క్రీడా రంగాన్నే విస్తుపోయేలా చేసింది.

**ఏకంగా 87 వేల కోట్ల రాబడి**

ఈసారి జరిగిన 2026 ఎడిషన్ క్రీడా పరంగా మైమరిపించడమే కాకుండా రాబడిలోనూ అపూర్వమైన రికార్డులను నెలకొల్పింది. కేవలం ఒక్క నెల వ్యవధిలోనే ఫిఫా ఏకంగా 9 బిలియన్ డాలర్లు (మన భారతీయ కరెన్సీలో సుమారు ?87,000 కోట్లు) ఆదాయాన్ని ఆర్జించిందని అంతర్జాతీయ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచ క్రీడా చరిత్రలో ఇప్పటివరకు ఏ ఒక్క టోర్నమెంట్ కూడా ఒకే ఎడిషన్‌లో ఈ స్థాయి భారీ ఆదాయాన్ని చవిచూడలేదు.

**ఈ చారిత్రక ఆదాయానికి ప్రధాన కారణాలు**

మ్యాచ్‌ల ప్రారంభానికి నెలల ముందే లక్షలాది టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. టికెట్ల ధరలు ఎంత ఎక్కువగా ఉన్నా, తమ అభిమాన జట్లను చూడటానికి అభిమానులు ఏమాత్రం వెనుకాడలేదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దిగ్గజ బ్రాండ్లు ఈ టోర్నీలో భాగస్వామ్యం అయ్యేందుకు పోటీపడ్డాయి. ప్రకటనలు, స్పాన్సర్‌షిప్ ఒప్పందాల ద్వారా రూ. వేల కోట్లు ఫిఫా ఖాతాలో చేరాయి. ప్రసార హక్కులు ఊహించని ధరకు అమ్ముడుపోగా అధికారిక జెర్సీలు, మెర్చండైజ్ అమ్మకాలు కూడా ఈ ఆదాయానికి భారీగా ఊతాన్నిచ్చాయి.

**మెస్సీ, రొనాల్డో.. టోర్నీకే సమ్మోహన శక్తి**

2026 వరల్డ్ కప్‌పై గ్లోబల్ స్థాయిలో ఇంతటి అపారమైన ఆసక్తి ఏర్పడటానికి మరో ముఖ్య కారణం లియోనెల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో. ఆధునిక ఫుట్‌బాల్ మహామహులుగా వెలుగొందుతున్న ఈ ఇద్దరు దిగ్గజాలకు బహుశా ఇదే చివరి ప్రపంచకప్ కావచ్చు అనే అంచనాలు ఉండటంతో అభిమానులు మ్యాచ్‌లకు పోటెత్తారు. వీరిద్దరి ఆటను ప్రత్యక్షంగా వీక్షించేందుకు ప్రపంచ నలుమూలల నుంచి క్రీడాభిమానులు లక్షల సంఖ్యలో స్టేడియాలకు తరలిరావడంతో దాదాపు ప్రతి మ్యాచ్ హౌస్‌ఫుల్ కాంబోతో సాగింది.

**2022 తో పోలిస్తే భారీ లీప్**

2022 ఖతార్ వరల్డ్ కప్ నమోదు చేసిన ఆదాయ రికార్డులను 2026 ఎడిషన్ సునాయాసంగా తుడిచిపెట్టేసింది. ఈ స్థాయి ఆర్థిక విజయం సాధించడం ద్వారా ఫిఫా వరల్డ్ కప్ గ్లోబల్ స్పోర్ట్స్ మార్కెట్‌లో తన సార్వభౌమత్వాన్ని మరోసారి చాటుకుంది. ఒక్క నెల వ్యవధిలోనే ?87 వేల కోట్లు సాధించి చారిత్రక మైలురాయిని చేరుకున్న ఈ రికార్డును రాబోయే రోజుల్లో అధిగమించడం ఏ ఇతర క్రీడా ఈవెంట్‌కైనా ఒక పెద్ద సవాలుగా మారడం ఖాయం..

# కాంగ్రెస్ తెచ్చిన కరువుతో రైతులు అల్లాడుతున్నారు

# కాంగ్రెస్ సినిమా అట్టర్ ఫ్లాప్

**మంచిర్యాల:** ఒక్క రైతులకే కాకుండా అన్ని వర్గాలకి హామీలిచ్చి మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. యువతకు యువత డిక్లరేషన్ పేరిట చేసిన మోసం పైన యువసంగ్రామ సదస్సు తో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాం. అక్కడ వచ్చిన యువత కాంగ్రెస్ ప్రభుత్వంని ముఖ్యంగా రేవంత్ రెడ్డిని ఎండగట్టారు. యువత చేతికి రేవంత్ రెడ్డి దొరికితే పొట్టు పొట్టు కొట్టేటట్టు ఉన్నారు. తెలంగాణలో మళ్లీ రైతు ప్రభుత్వం రావాలి అంటే కాంగ్రెస్ నాయకులను ఉరికించి తరమాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.మంగళవారం నాడె లక్సెట్టిపేట లోని శ్రీ వాసవి గార్డెన్స్ లో జరిగిన రైతు సదస్సులో అయన పాల్గోన్నారు.కేటీఆర్ మాట్లాడుతూ అప్పుడే తెలంగాణలో కేసీఆర్ రి ఆధ్వర్యంలో రైతు ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుంది. తెలంగాణ యువత, రైతన్నలు కలిసి కన్నెర్ర చేస్తే కాంగ్రెస్ నాయకులు బయటికి కూడా రాలేరు. ఇప్పటికే 31 నెలలు అన్ని వర్గాలను మోసపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇక మిగిలింది 29 నెలలు మాత్రమే. ఇప్పటికే కాంగ్రెస్ సినిమా అట్టర్ ఫ్లాప్ అయిపోయింది. మంచిర్యాల ఎమ్మెల్యే మంచి పనులు చేయాలి, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు.కానీ మా పార్టీ నేతలను ప్రజలను వేధిస్తే ఊరుకునేది లేదు. మంచిర్యాలలో పార్టీ శ్రేణులను ఇబ్బంది పెట్టే ప్రతి ఒక్కరి పేరు రాసి పెట్టుకోండి. అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసులను, అధికారులను వేధించిన వారిని వదిలిపెట్టేదే లేదు. ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు ప్రజల కోసం పని చేయాలి కాంగ్రెస్ కోసం కాదు. ఈ దుర్మార్గపు రాక్షస కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలబడకండి లేకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు అవుతాయి. యువత ఏ విధంగా తిరగబడిందో దేశ రాజధానిలో చూస్తున్నాము. ఢిల్లీలో వేల మంది పిల్లలు పార్లమెంట్ దగ్గర నిలబడి కేంద్రాన్ని గడగడలాడించిరో చూస్తూ ఉన్న చూసాము. తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇదే పరిస్థితి ఎదురవుతుంది. యువత ఆకాంక్షలను పట్టించుకోకుంటే తెలంగాణ ఉద్యమ కాలంలో మాదిరి ఉవ్వెత్తున ఎగిసి పడుతుంది. కాంగ్రెస్, బీజేపీలను తన్ని తరిముతుందని అన్నారు.



ఉడుకు నెత్తురుతో యువత కేసీఆర్ ఆధ్వర్యంలో మరోసారి తిరగబడే రోజు దగ్గరలో ఉన్నది. యువత, రైతన్నలు తిరగబడితే ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా బయటికి తిరగలేరు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్ తెచ్చిన కరువుతో రైతులు అల్లాడుతున్నారు ప్రభుత్వం పంటలు కొనుగోలు చేయక నిర్లక్ష్యం చేయడంతో నలుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారు. రైతు కుటుంబాలకు న్యాయం జరగాలని బి.ఆర్.ఎస్ 8 గంటలు ధర్నా చేసినా ప్రభుత్వం మనసు కరగలేదు. రెండున్నర నెలలు గడిచిన రైతు కుటుంబాలను ఆదుకునే సోయి ప్రభుత్వానికి లేదు. కిరాతకమైన ప్రభుత్వం రాష్ట్రంలో పాలిస్తుంది. షాపులో దొరికే యూరియాను యాప్ ఇస్తూ ఇబ్బందులు పెడుతున్నారు. ఓటేసిన పాపనికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాటేస్తుంది. కరువుకి పరిష్కారమైన కాళేశ్వరంపై చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. కాళేశ్వరంలో పంపులు ఆన్ చేస్తే ఎల్లంపల్లికి నీళ్లొచ్చే అవకాశం ఉంది. కన్నెపల్లి వద్ద 94ఎ ఎత్తులో నీరు పారుతున్నాయి... అన్నారం సిందిళ్ళ మెడిగడ్డ బ్యారేజీలు సమన్వయంతో నడిపిస్తే రోజుకు 3టీఎంసీల ఎత్తిపోయవచ్చు. రెండు పిల్లర్లు కుంగితే.. 36 నెలల్లో ఎందుకు రిపైర్ చేయడం లేదని రైతులు నిలదీస్తున్నారని మండిపడ్డారు.

# ప్రజా భద్రతే లక్ష్యం పోలీసింగ్‌లో ప్రజల భాగస్వామ్యమే

# విజయానికి మూలం: సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్:** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, మంగళవారం ఇల్లందకుంట మండలంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజా భద్రత, పర్యావరణ పరిరక్షణ, విద్యార్థుల అవగాహన, రోడ్డు భద్రత, పోలీసింగ్ బలోపేతానికి సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదట ఇల్లందకుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా నిఘా వ్యవస్థను ప్రారంభించిన సీపీ, గ్రామాల్లో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, దర్యాప్తులో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రజల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు.అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. నేటి మొక్కలే రేపటి తరాలకు జీవనాధారమని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా అత్యవసర పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్లు ముద్రించిన ఎగ్జామ్ ప్యాడ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యతో పాటు భద్రతపై కూడా అవగాహన కలిగి ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.
రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా స్థానిక ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసిన సీపీ, హెల్మెట్ ధరించడం చట్టబద్ధమైన బాధ్యత మాత్రమే కాకుండా ప్రాణ రక్షణకు అత్యంత అవసరమని పేర్కొన్నారు.అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, పోలీస్–ప్రజల సమన్వయంతోనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామాల్లో మాదకద్రవ్యాలు, జూదం, సైబర్ మోసాలు, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో హుజూరాబాద్ ఏసీపీ మాధవి, హుజూరాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, జమ్మికుంట రూరల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్, ఇల్లందుకుంట ఎస్సై ఎం. క్రాంతికుమార్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు మరియు స్థానికులు పాల్గొన్నారు.




# నీటి సంరక్షణ పనులు ముమ్మరంగా చేయాలి

రాజన్న సిరిసిల్ల
జిల్లావ్యాప్తంగా నీటి సంరక్షణ పనులు ముమ్మరంగా చేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తెలంగాణ జలసిరి, ఇందిరమ్మ ఇండ్ల పై హౌసింగ్ ఏఈలు, ఎంపీడీఓలు, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలాలు తగ్గుతున్నాయని తెలిపారు. భవిష్యత్తు అవసరాలు, పంటల సాగు, తాగునీరు, భూగర్భ జలాల వృద్ధి కోసం వర్షం నీటిని ఒడిసి పట్టాలని పిలుపు నిచ్చారు.తెలంగాణ జలసిరి కింద జల సంరక్షణ కోసం చేపట్టనున్న పనులు, లాభాలపై టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించాలని సూచించారు.
ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇంకుడు గుంతలు, పంట కుంటలు (పామ్ పాండ్), ఊట కుంట (పర్కొలేషన్ ట్యాంక్), బోరు బావుల రీచార్జ్ పనులు జిల్లాలోని మున్సిపాలిటీలు, అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టి.. పూర్తి చేయాలని ఆదేశించారు. ఫాం పాండ్స్ తో రైతుల పొలాల్లో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని, ఎన్నో లాభాలు ఉన్నాయని తెలియజేస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో ఫాం పాండ్స్, బోర్ వెల్స్ రీచార్జ్ పనులు చేసుకునేలా చూడాలని సూచించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో ప్రభుత్వ, ప్రజల బోర్ వెల్స్ రీచార్జ్ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. బోర్ వెల్స్ రీచార్జ్ తో భూగర్భ జలాలు పెరిగి నీటి ఇబ్బందులు దూరమవుతాయనే విషయాన్ని తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే నీటి వృథాను అరికట్టాలని పేర్కొన్నారు.

# చిన్నవంగలీ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**చాగలమర్రి :** చాగలమర్రి మండలంలోని చిన్నవంగలీ గ్రామంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ గారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ గారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఖరీఫ్ పంట కాలంలో ఎల్ నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుందని కనుక రైతులందరూ తప్పనిసరిగా పంట భీమా చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పంట భీమా పథకం రెండు విధాలుగా వాతావరణ ఆధారిత భీమా మరియు ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం అమలు చేయడం జరుగుతుంది. వాతావరణ ఆధారిత భీమా కింద ప్రత్తి, అరటి, వేరుశనగ పంటలు మరియు పి.ఎం.ఎఫ్.బి.ఐ క్రింద మొక్కజొన్న,మినుము, జొన్న,ఆముదం, సజ్జలు, కందులు, ఉల్లి మరియు వరి పంటలు నోటిఫై చేయబడినవి. వాతావరణ ఆధారిత భీమా మరియు ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద వివిధ పంటలకు కొరకు ఈ నెల 30.07.2026 తేదీ మరియు వరి పంటకు ఆగస్ట్ 15 తేదీ వరకు రైతులు ప్రీమియం చెల్లించుటకు అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి నరేంద్ర మాట్లాడుతూ వాతావరణ ఆధారిత భీమా కొరకు అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆమోదం పొందిన సంస్థ. రైతులకు ప్రీమియం చెల్లింపులు, క్లెయిమ్ వివరాలు వాటి సందేహాలను దానికి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి పూర్తిగా వివరించడం జరిగింది. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో పంట భీమా అత్యంత ఆవశ్యకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ. ఈ. ఓ లు మంజుల, రేవతి మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు ఇతర రైతులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో రూ.10 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు సీజ్

వరంగల్:నగరంలోని బంగారు ఆభరణాల దుకాణాల్లో బీఐఎస్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిటీ నంబర్ లేకుండానే విక్రయాలు చేపడుతున్నట్లు గుర్తించి పలు ఆభరణాలను సీజ్ చేశారు. వివిధ దుకాణాల్లో రూ.10కోట్ల విలువైన సుమారు 8 కిలోల బంగారు ఆభరణాలను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆయా దుకాణాల్లో తనిఖీలు చేపడుతున్నట్లు చెప్పారు.

## ఆర్ఎస్‌కేలపై మంత్రి స్పష్టీకరణ: రైటర్లకు నష్టం ఉండదు

అమరావతి:రెవెన్యూ సేవా కేంద్రాల (ఆర్ఎస్‌కేలు) ప్రవేశం ద్వారా ఎవరికీ నష్టం ఉండదని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని, డాక్యుమెంట్ రైటర్ల ఉపాధికి ఎలాంటి ఇబ్బంది ఏర్పడదని హామీ ఇచ్చారు. రెవెన్యూ సంస్కరణల్లో భాగంగా ఆర్ఎస్‌కేలను టెక్నాలజీతో అనుసంధానం చేసి ప్రక్రియలను సులభతరం చేస్తామని మంత్రి తెలిపారు.బ్లాక్‌చైన్, డిజిటల్ లాకింగ్ వంటి ఆధునిక వ్యవస్థల ద్వారా మోసాలు, నకిలీలు నివారించి పారదర్శకతను నిర్ధారిస్తామన్నారు.

**ప్రైవేటైజేషన్ కాదు... సేవా మెరుగుదల మాత్రమే**

ఈ కేంద్రాలు ప్రైవేటైజేషన్ కిందకు వచ్చే అవకాశం లేదని, వీటిని ప్రజల సౌకర్యార్థం మాత్రమే ప్రారంభిస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లోనూ, విదేశాల్లో కూడా ఇలాంటి సేవా కేంద్రాలు విజయవంతంగా నడుస్తున్నాయని చెప్పారు. డాక్యుమెంట్ రైటర్లు తమ వృత్తిని కొనసాగించవచ్చని, వారి మార్గదర్శకత్వంలోనే పనులు జరుగుతాయని హామీ ఇచ్చారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సౌకర్యాల కొరత, సమస్యలను పరిష్కరించడం లక్ష్యమన్నారు.
విపక్షాలు రాజకీయ లాభం కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మంత్రి ఆరోపించారు. గతంలో వారు ఇలాంటి టెండర్లు ఇచ్చి మోసాలకు పాల్పడిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం పైలట్ ప్రాతిపదికన జిల్లాల వారీగా ఒక్కొక్కటి మాత్రమే అమలు చేస్తూ ప్రజల అభిప్రాయాలు సేకరించి ముందుకు సాగుతుందని తెలిపారు.

## కాకినాడలో బాలకృష్ణకు ప్రమాదం ఫోన్‌లో పరామర్శించిన నారా లోకేష్

**అమరావతి:** కాకినాడలో జరుగుతున్న సినిమా షూటింగ్‌లో ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గాయపడిన ఘటనపై రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్పందించారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే ఆయన బాలకృష్ణకు ఫోన్ చేసి పరామర్శించారు.
ఈ సందర్భంగా ప్రమాదం ఎలా జరిగిందో, ఆయన ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో ఫోన్‌లో అడిగి తెలుసుకున్నారు. బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఎనగండ్ల పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

**సి.బెళగల్, జూలై 21:** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఎనగండ్లలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఈవో–2 ఆదాం బాషా మంగళవారం పరిశీలించారు.విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలు, వంటశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించిన ఆయన పథకం అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారం అందించేలా నిరంతరం చర్యలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.

## పోలవరం జిల్లాబిజెపి లో 12 మండలాలకు కొత్త ఇన్‌చార్జ్‌ల నియామకం

**పార్టీని గ్రామస్థాయి వరకు బలోపేతం చేసేందుకు చర్యలు**

**రంపచోడవరం డివిజన్.**

భారతీయ జనతా పార్టీ పోలవరం జిల్లాలో సంస్థాగత బలోపేతంలో భాగంగా 12 మండలాలకు కొత్త ఇన్‌చార్జ్‌లను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు ఈకా బుల్లికొండలుదొర ఉత్తర్వులు జారీ చేశారు.మండల స్థాయిలో పార్టీ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, గ్రామస్థాయి వరకు పార్టీని విస్తరించడం, సభ్యత్వ నమోదును వేగవంతం చేయడం దీని ముఖ్య ఉద్దేశమని జిల్లా అధ్యక్షులు తెలిపారు.
నియమితులైన మండల ఇన్‌చార్జ్‌ల వివరాలు:
ఎటపాక – నోముల రామారావు, కూనవరం – డి.వి.రమణారెడ్డి, వి.ఆర్.పురం – నామాల శ్రీనివాసు, చింతూరు – పాయం వెంకయ్య, మారేడుమిల్లి – కె.ఎల్.ఎన్. గురుప్రసాద్, దేవీపట్నం – కారం సీతా రామన్న దొర, రంపచోడవరం – కుంజం వెంకటేశ్వర్లు, గంగవరం – కుండ్ల కృష్ణారెడ్డి, అడ్డతీగల – కె.వి.వి. సత్యనారాయణ రెడ్డి, రాజవొమ్మంగి – కుంజం సత్యనారాయణమ్మ, వై.రామవరం – ఈటూరి స్వప్న కుమారి, గుర్తేడు – ముర్ల బాలురెడ్డి.నూతనంగా నియమితులైన ఇన్‌చార్జ్‌లు ఆయా మండల అధ్యక్షులతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజాహిత పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని జిల్లా అధ్యక్షులు ఆదేశించారు.ఈ సందర్భంగా నూతన ఇన్‌చార్జ్‌లకు జిల్లా బిజెపి శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశాయి. ఈ ప్రకటనను పోలవరం జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు ఈ క బుల్లి కొండల దొర విడుదల చేశారు

## తెలుగు గంగ ఎడమ కాలువ ద్వారా నీరు విడుదల చేసిన మైదుకూరు ఎమ్మెల్యే బద్వేలు టిడిపి ఇన్చార్జ

**బద్వేలు :**మైదుకూరు నియోజకవర్గం, బి.మఠం మండలం పరిధిలోని బ్రహ్మంసాగర్ ఎడమ కాలువ ద్వారా మంగళవారంనీటిని విడుదల చేసిన మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ , బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఉ ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి
ఈ సందర్భంగా బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, కాలవ ద్వారా నీటి విడుదలతో బద్వేలు నియోజకవర్గంలోని అన్ని మండల ప్రాంతాల రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడి పంటలు సమృద్ధిగా పండుతాయని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.రైతులు విడుదలైన నీటిని సమర్థవంతంగా వినియోగించుకుని అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోకీళ్ల నొప్పికి 'పూడిక చికిత్స' జెనిక్యులర్ ఆర్టరీ ఎంబోలైజేషన్



అనుభవించినవారికే తెలుసు మోకీళ్ల నొప్పి బాధ! అంతలా వేధిస్తుంది మరి. కూర్చోవటం, లేవటం.. కొన్నిసార్లు నడవటమూ కష్టమే. నొప్పి తగ్గటానికి మాత్రలు, ఫిజియోథెరపీని ఆశ్రయించేవారు ఎందరో. వీటితో ఉపశమనం కనిపించకపోతే స్టెరాయిడ్ ఇంజెక్షన్లు మేలు చేస్తాయి. కొందరికి ఇవీ పనిచేయకపోవచ్చు. చిట్టచివరి అవకాశం మోకీళ్ల మార్పిడే. అయితే ఇది అందరికీ కుదరకపోవచ్చు. కొందరికి శస్త్రచికిత్స వీలు కాకపోవచ్చు. కొందరు చిన్న వయసులో మార్పిడికి ఇష్టపడకపోవచ్చు. మరెలా? ఇక్కడే జెనిక్యులర్ ఆర్టరీ ఎంబోలైజేషన్ (జీఏఈ) అనే వినూత్న ప్రక్రియ ఆదుకుంటోంది. మూలంలోనే నొప్పి కారణాన్ని అదుపు చేయటం ద్వారా దీర్ఘకాలం ఉపశమనం కలిగించటం దీని ప్రత్యేకత.

మనం అటూ ఇటూ తేలికగా కదులుతున్నామంటే అంతా మోకీళ్ల చలవే. శరీర బరువును మోసే ఇవి సవ్యంగా, సాఫీగా కదలటం వల్లనే రోజువారీ పనులు హాయిగా చేసుకోగలుగుతున్నాం. మోకాలి ఎముకలు కలిసే చోట.. మధ్యలో మందమైన రబ్బరులాంటి మృదులాస్థి (కార్టిలేజ్) ఉంటుంది. ఇది కుషన్‌లాగా పనిచేస్తూ ఎముకలు ఒకదాంతో మరోటి రాసుకోకుండా కాపాడుతుంది. మోకీళ్ల చుట్టూరా ఉండే సైనోవియం పొర నుంచి విడుదలయ్యే జిగురుద్రవమూ కదలికలు సాఫీగా సాగటానికి తోడ్పడుతుంది. కాకపోతే వయసు మీద పడుతున్నకొద్దీ మృదులాస్థి క్షీణిస్తూ రావటమే సమస్య. దీంతో ఎముకలు ఒకదాంతో మరోటి రాసుకొని నొప్పి, వాపు (ఆస్టియో ఆర్థ్రయిటిస్) మొదలవుతాయి. అయితే ఎముకలు రాసుకోవటమే కాదు.. దీర్ఘకాల వాపు ప్రక్రియ (క్రానిక్ ఇన్‌ఫ్లమేషన్) సైతం నొప్పికి దారితీస్తుంటుంది. మృదులాస్థి క్షీణించటం మూలంగా లోపల వాపు ప్రక్రియ ప్రేరేపితమవుతుంది. ఇదిలాగే కొనసాగుతున్నకొద్దీ సైనోవియం పొర మందమవుతూ వస్తుంటుంది. అంతేకాదు, అక్కడ కొత్తగా రక్తనాళాలూ పుట్టుకొస్తాయి. క్రమంగా కొత్త నాడులు కూడా ఏర్పడతాయి. ఇవి చికాకు కలిగించటం మోకీళ్ల నొప్పికి దారితీస్తుంది. మరి కొత్త రక్తనాళాలను పూడ్చేస్తే నొప్పి తగ్గుతుందా? ఇదే జెనిక్యులర్ ఆర్టరీ ఎంబోలైజేషన్ ఆలోచనకు పురుడు పోసింది. దీన్ని 2014లో జపాన్‌కు చెందిన డాక్టర్ ఒకునో ఆరంభించారు. అనతికాలంలోనే ఇది ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. ఐదారేళ్లుగా అంతర్జాతీయంగా దీనిపై ఆసక్తి పెరిగిపోతోంది. విస్తృతంగా జరుగుతున్న అధ్యయనాలు, అనుభవాలన్నీ మంచి ఫలితాలనే కనబరుస్తుండటం విశేషం. వినూత్న ప్రక్రియజెనిక్యులర్ ఆర్టరీ ఎంబోలైజేషన్ చిన్న రంధ్రంతోనే చేసే ప్రక్రియ. ఒకరకంగా దీన్ని గుండెకు చేసే యాంజియోప్లాస్టీతో పోల్చుకోవచ్చు. కాకపోతే చిన్న తేడా ఉంది. యాంజియోప్లాస్టీలో పూడికను తొలగించి, స్టెంటు అమరుస్తారు కదా. అదే ఎంబోలైజేషన్‌లో సూక్ష్మ పూసల్లాంటి ఎంబోస్ఫేర్స్‌ను జొప్పించి, కొత్తగా ఏర్పడిన అనవసర రక్తనాళాలను పూడుస్తారు. ఇదో వినూత్న ప్రక్రియ. మందులు, ఫిజియోథెరపీ, సర్జరీ మాదిరిగా కాకుండా ఇది వాపు ప్రక్రియకు దారితీసే కారణాన్ని నేరుగా అదుపు చేస్తుంది. అందువల్ల ఫలితమూ త్వరగా కనిపిస్తుంది. నిజానికి మోకీళ్లు బాగా దెబ్బతిన్నవారికి కీళ్ల మార్పిడి చికిత్సే ప్రామాణికం. అయితే కేవలం 9 నుంచి 33 శాతం మందే మార్పిడికి మొగ్గుచూపు తున్నారు. మార్పిడి చేయించుకున్నవారిలోనూ దాదాపు 20% మంది సంతృప్తి చెందటం లేదు. నొప్పి అంతగా తగ్గకపోవటమే దీనికి కారణం. వీరిలో మోకీళ్ల తీరు కన్నా సైనోవియం వాపే నొప్పికి కారణమవుతోందనే భావన బలపడుతోంది. కాబట్టే చిన్న రంధ్రంతో చేసే ప్రత్యామ్నాయ చికిత్సలకు ప్రాధాన్యం పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే జీఏఈ మంచి అవకాశంగా కనిపిస్తోంది.

### ఎలా చేస్తారు?

మోకీళ్లకు ఐదారు ధమనులు రక్తాన్ని సరఫరా చేస్తుంటాయి. వీటి ద్వారానే కొత్త రక్తనాళాలు ఏర్పడిన చోటుకు చేరుకుంటారు. ముందుగా గజ్జల వద్ద చిన్న కోత పెట్టి, లోపలికి అతి సన్నటి (2 మి.మీ.) గొట్టాన్ని పంపిస్తారు. దీని ద్వారా మోకీళ్ల రక్తనాళాల వద్దకు చేరుకొని, రంగును పంపించి పరిశీలిస్తారు. కొత్తగా ఏర్పడిన నాళాలు, వాపు ప్రక్రియ తలెత్తిన చోట నల్లగా కనిపిస్తుంది.

స్కాన్ దృశ్యాలను ప్రత్యక్షంగా చూస్తూ ఆ భాగానికి రక్తాన్ని సరఫరా చేసే ధమనిని గుర్తిస్తారు. దాని ద్వారా కొత్త రక్తనాళాలు ఏర్పడిన చోట కొద్ది మొత్తంలో సూక్ష్మమైన పూసల్లాంటి ఎంబోస్ఫేర్స్‌ను జొప్పిస్తారు. తిరిగి రంగును ఎక్కించి, వాపు ప్రక్రియతో ముడిపడిన నలుపు తగ్గిందో లేదో గమనిస్తారు. అది తగ్గేంతవరకు ఎంబోస్ఫేర్స్‌ను ప్రవేశపెడతారు. ఇవి అక్కడ కుదురుకొని, పూడికలా ఏర్పడతాయి. దీంతో కొత్త రక్తనాళాలకు మాత్రమే రక్త సరఫరా నిలిచిపోతుంది. మామూలు కణజాలానికి యథావిధిగా రక్తం సరఫరా అవుతుంది. ఫలితంగా వాపు ప్రక్రియ తగ్గి, నొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది.

పూసలను జొప్పించటం పూర్తయ్యాక, గొట్టాన్ని బయటకు తీస్తారు. రంధ్రం చేసిన చోట బ్యాండేజీ వేస్తారు. కుట్ల అవసరమేమీ ఉండదు.

రెండు మోకీళ్లకూ జీఏఈ అవసరమైతే వేర్వేరుగా చేస్తారు. వీలుంటే ఒకేసారి చేయొచ్చు కూడా.

### సురక్షితం-సమర్థం

జెనిక్యులర్ ఆర్టరీ ఎంబోలైజేషన్ చికిత్స పూర్తిగా సురక్షితం. ఒకట్రెండు గంటల్లోనే చికిత్స పూర్తవుతుంది. తర్వాత మూడు గంటల సేపు పడుకొని ఉంటే చాలు. అదే రోజు ఇంటికి వెళ్లొచ్చు. మూడు నుంచి ఐదు రోజుల వరకు కొద్దిగా నొప్పి ఉండటం తప్పిస్తే పెద్దగా దుష్ప్రభావాలేవీ ఉండవు. ఒకట్రెండు రోజుల్లోనే రోజువారీ పనులు చేసుకోగలుగుతారు.

సాధారణంగా రెండు, మూడు వారాల తర్వాత నుంచి నొప్పి తగ్గటం మొదలవుతుంది. దీర్ఘకాలం నొప్పి తగ్గుముఖం పట్టటం గొప్ప విషయం. చాలామందికి.. ముఖ్యంగా మోకీళ్లు మరీ ఎక్కువగా దెబ్బతినని వారికి రెండేళ్ల వరకూ 60-80% నొప్పి తగ్గుతుండటం విశేషం.

కొత్త రక్తనాళాలతో పాటు కొత్త నాడులను మాడ్చే ప్రక్రియ (నర్వ్ అబ్లేషన్) కూడా చేస్తే మరింత ఎక్కువ ఫలితం కనిపిస్తుంది.

### పరీక్షలతో నిర్ణయం

రక్తనాళాలను పూడ్చటానికి ముందు మోకీళ్లు ఎంతవరకు దెబ్బతిన్నాయనేది చూడటం ముఖ్యం. కొత్త రక్తనాళాలు ఏర్పడినచోట వాపు ప్రక్రియ మూలంగా నొప్పి ఉద్ధృతమవుతుంది. అందువల్ల నొప్పి ఉన్నచోట వేలితో నొక్కి చూసి, వాపు ప్రక్రియ తీరును అంచనా వేస్తారు.

ఎక్స్‌రే తీస్తే సమస్య స్పష్టంగా బయటపడుతుంది. ఎక్స్‌రేలో కేఎల్ గ్రేడులను బట్టి మోకీలు ఎంతవరకు అరిగిందో తెలుస్తుంది. ఆకారం మారినా బయట పడుతుంది. దీని ద్వారా జీఏఈ ఉపయోగపడుతుందో లేదో కూడా నిర్ణయిస్తారు.

అవసరమైతే ఎంఆర్ఐ స్కాన్ చేయిస్తారు. ఇందులో మృదులాస్థి, దీని కింది ఎముక తీరుతో పాటు మెనిస్కస్‌లో చీలికలు, సైనోవియం పొర మందం వంటివన్నీ స్పష్టంగా తెలుస్తాయి.

అలాగే రక్తనాళంలోకి ఎక్కించే రంగును శరీరం సురక్షితంగా బయటకు పంపుతుందో లేదో తెలుసుకోవటానికి రక్త పరీక్షలూ చేయాల్సి ఉంటుంది. అనంతరం చికిత్స మొదలెడతారు.

### అందరికీ కాదు

జీఏఈ ప్రక్రియలో ఎంపిక ముఖ్యం. ఇది నొప్పి నుంచి ఉపశమనం కలిగించేదే గానీ పూర్తిగా మోకీళు అరగటాన్ని నయం చేసేది కాదని గుర్తించాలి. ఎవరికి ఉపయోగపడుతుందో సరిగ్గా నిర్ణయించి, చికిత్స చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది.

కేఎల్ గ్రేడ్ 1, 2, 3 గలవారికి బాగా ఉపయోగపడుతుంది. అంటే మోకీళ్లు మరీ ఎక్కువగా దెబ్బతిననివారికి మేలు చేస్తుందన్నమాట. గ్రేడ్ 4లోనూ మోకీళ్ల ఆకృతి మారని వారికి 60% వరకు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

మోకీళ్ల మార్పిడి శస్త్రచికిత్స వెంటనే వద్దనుకునే వారికిది మంచి ప్రత్యామ్నాయం. కృత్రిమ మోకీళ్లు 20 ఏళ్ల వరకూ పనిచేస్తాయి. ఇప్పుడు జీవనకాలం పెరుగుతోంది. ఎవరైనా 50 ఏళ్ల వయసులో మోకీళ్ల మార్పిడి చేయించుకున్నారనుకోండి. తిరిగి 70 ఏళ్ల వయసులో మళ్లీ మార్పిడి అంటే అంత తేలిక కాదు. గుండెజబ్బుల వంటివి తలెత్తితే సర్జరీ కుదరకపోవచ్చు. ఒకవేళ చేసినా కోలుకోవటానికి ఎక్కువ సమయం పట్టొచ్చు. మోకీలు మార్పిడి చేసినా కొందరికి పూర్తిగా నొప్పి తగ్గకపోవచ్చు.

# పిక్కకు పోషణ



అర్ధరాత్రి మంచి గాఢనిద్రలో ఉండగా పిక్క కండరాలు పట్టేయటం, తీవ్రమైన నొప్పితో నిద్రలోంచి లేవటం చాలామందికి అనుభవమే. ఇది వృద్ధుల్లో మరింత ఎక్కువ. పిక్కలు పట్టేయటానికి ప్రధాన కారణం కదలికలకు తోడ్పడే చలన నాడులు వేగంగా, మాటిమాటికీ ఉత్తేజితం కావటం. వయసు మీద పడుతున్నకొద్దీ ఈ నాడులు క్షీణిస్తూ వస్తాయి కాబట్టి వృద్ధాప్యంలో మరింత ఎక్కువగా పిక్కలు పట్టేస్తుంటాయి. అరవై ఏళ్లు పైబడ్డవారిలో సుమారు మూడింట ఒకరు, 80 ఏళ్లు దాటినవారిలో దాదాపు సగం మంది పిక్క కండరాలు పట్టేయటంతో సతమతమవుతుంటారు. కండరాలు బలంగా ఉండటానికి, పిక్కలు పట్టేయకుండా చూసుకోవటానికి వ్యాయామం కీలకమే అయినా పోషకాహారమూ ముఖ్యమే. కండరాల పనితీరును కాపాడే అలాంటి కొన్ని పోషకాలు ఇవిగో..

మెగ్నీషియం: ఇది కండరాలు వదులుగా ఉండేలా చేస్తుంది. మెగ్నీషియం మోతాదులు తగ్గితే తరచూ కండరాలు పట్టేస్తుంటాయి, బిగుసుకుపోతుంటాయి. వృద్ధుల్లో ఇది మరింత ఎక్కువ.

విటమిన్ డి: ఇది కండరాలు బలోపేతం కావటానికి, సమన్వయంతో పని చేయటానికి తోడ్పడుతుంది. క్యాల్షియాన్ని శరీరం గ్రహించుకునేలా చేయటంలో సాయం చేస్తుంది. దీంతో కండరం సరిగా సంకోచించేలా చేస్తుంది. విటమిన్ డి తగ్గితే కండర బలహీనత, కింద పడిపోయే ముప్పు పెరుగుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

విటమిన్ ఇ: యాంటీఆక్సిడెంట్‌గా పనిచేసే ఇది రక్త ప్రసరణను పెంచుతుంది. వాపు ప్రక్రియను తగ్గిస్తుంది. ఇలా కండరాలు కోలుకోవటానికి తోడ్పడుతుంది. నిస్సత్తువను నివారిస్తుంది. కాడ్ లివర్ నూనె: ఇందులో సహజంగానే విటమిన్ డి,

ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలుంటాయి. ఇవి వాపు ప్రక్రియ తగ్గటానికి, కండరాలు కోలుకోవటానికి సహకరిస్తాయి. అందువల్ల కండరాలు బలంగా ఉండేలా చూసుకోవటానికి కాడ్ లివర్ నూనె మంచి పోషకమని చెప్పుకోవచ్చు. పిక్కలు పట్టేయటాన్ని తగ్గించుకోవటానికి, కదలికలు సాఫీగా సాగటానికి వృద్ధులకు బాగా తోడ్పడుతుంది. కదలికలకు, ఇతరుల మీద ఆధారపడకుండా ఉండటానికి, మొత్తంగా ఆరోగ్య సంరక్షణకు కండరాలే కీలకం. మెగ్నీషియం, విటమిన్ డి, విటమిన్ ఇ వంటి పోషకాలను తగినంతగా తీసుకోవటం.. అలాగే చురుకుగా ఉండటం ద్వారా కండరాలను బలంగా ఉంచుకోవచ్చు. ఆహారం, అవసరమైతే మాత్రలు లేదా తేలికైన జీవనశైలి మార్పులతో కండరాలను కాపాడుకోవటం మీద శ్రద్ధ పెట్టాలి. ముఖ్యంగా వయసు మీద పడుతున్నకొద్దీ హాయిగా జీవించటానికి ఇది అత్యవసరమని గుర్తించాలి.

## ఆధ్యాత్మికం : బుద్ధి అంటే ఏంటీ.. బుద్ధి లేకపోతే వచ్చే నష్టాలు ఏంటీ..

# యోగస్థితి లేకపోతే బుద్ధి ఉండదా..?

కర్మాచరణం.. బుద్ధి యోగంతో చెయ్యమని కదా చెప్పింది. ఆ బుద్ధి అన్ని సమయాల్లో సరిగ్గా పని చేయకపోవటానికి కారణం ఏమిటి? ఇష్టపడి కానీ, అయిష్టంతో కాని ఇంద్రియాలతో వ్యవహరించినట్టయితే మానవుడు ఇంద్రియాలలోనే నివసించటం జరుగుతుంది. ఏదైనా కావాలనే అభిలాషతోనైనా నిరంతరం తలుచుకుంటూ ఉండవచ్చు. కోరికని జయించాలనే భావంతో దానినే అనుక్షణం తలచుకుంటూ ఉండవచ్చు.రెండు సందర్భాలలోనూ ఇంద్రియాలకి లక్ష్యాలైన వాటిని తలచుకుంటూ ఉండటం వల్ల వాటితో సంబంధం ఏర్పడుతుంది. సంబంధం వల్ల కోరిక కలుగుతుంది. తెలియని వస్తువు కావాలనిపించదు కదా. ముందుగా ఇష్టం లేని వస్తువు మీద కోరిక కలుగుతుంది. దీనినే వైరభక్తి అనవచ్చునేమో. దీనికి ఉదాహరణగా ప్రస్తుత కాలంలో చాలామందికి ఉన్న చాలా అలవాట్లని (మద్యం, పొగాకు, గంజాయి మొదలైనవి) చెప్పవచ్చు. ఇవి కావాలని ఎవరూ. అనుకోరు. మొదటిమారు రుచి చూసినప్పుడు నచ్చకపోయినా, వాటి సాన్నిహిత్యం వాటికి అలవాటు పడేట్టు చేస్తుంది. అంటే ఇష్టం వల్ల మాత్రమే కాదు, తీవ్రమైన అయిష్టం వల్ల కూడా సంగం కలుగుతుంది. సంగం వల్ల కోరిక కలుగుతుంది. కోరిక క్రోధానికి దారి తీస్తుంది. ఎట్లాగంటే. అనుకున్న కోరిక తీరకపోయినా, తీరటానికి అవరోధాలు కలిగినా వచ్చేది కోపమే కదా. ఆ కోపం నిలబడిపోతే అది క్రోధం అవుతుంది. కామము.. క్రోధము జంటగా ఉంటాయి. క్రోధం ఉన్నప్పుడు. తెలివికి పొర కమ్ముతుంది. దీనివల్ల అంతకుముందు. తెలిసిన విషయాలు కూడా గుర్తు రావు. మామూలుగా కూడా కోపంలో ఒకదానికి బదులు మరొకటి చేయటం, అసలు విషయం గుర్తురావటం లేదని బాధపడుతూ ఉండటం గమనించవచ్చు. తెలిసిన మంచి విషయాలే మరపుకి రావటంతో బుద్ధి నశిస్తుంది. బుద్ధి నశిస్తే సమస్తం నాశనమైనట్టే కదా..!

బుద్ధి నశించకుండా దానితో కలిసి ఉండటం (బుద్ధి యోగం) వల్ల రాగద్వేషాలు తొలగిపోతాయి. అంటే తీవ్రమైన ఇష్టం కానీ, అయిష్టం కాని ఉండవు. ఇంద్రియాలు ఇంద్రియార్థాలలో వర్తిస్తున్నా ఇంద్రియాలు తన ఆధీనంలోనే ఉంటాయి. సమర్థుడైన యజమాని ఆధీనంలో ఉన్న సేవకులలాగా ఇంద్రియాలు వర్తిస్తూ ఉంటాయి. యజమాని మంచి వాడైనప్పుడు సేవకులు బలవంతంగా కాక ప్రేమతో, ఇష్టంగా పనిచేస్తారు.. అప్పుడు సేవకులు తాము చేసే పనిని సంతోషంగా చేస్తారు. వారికి కూడా ఆనందం లభిస్తుంది - జీత భత్యాలతో పాటు. అదేవిధంగా ఇంద్రియాలు తన అధీనంలో ఉన్నప్పుడు కన్ను తనకి నచ్చిన రూపంలో.




వర్తిస్తున్నా, చెవి తనకి ఇష్టమైన శబ్దమునందు వర్తిస్తున్నా, నాలుక కోరిన రుచియందు వర్తిస్తున్నా, ముక్కు తనను ఆకర్షించిన వాసనను ఆస్వాదిస్తున్నా, శరీరం స్పర్శను ఆనందిస్తున్నా అవి తన ఆధీనంలో ఉంటాయి. వాటిని నిరోధించే ప్రయత్నం చేస్తే ఎదిరించటానికి సిద్ధం అవుతాయి. వాటిపై నిఘా ఉంచి వాటి పనిని వాటిని చేసుకోనిస్తే మంచిది. కాస్త అలుసు ఇస్తే మాత్రం నెత్తికెక్కి పెత్తనం చేస్తాయి. బానిసని చేసుకుంటాయి. అంటే అతిగా ఇష్టపడ్డా, కోప్పడ్డా సంగమే కదా. ఇంద్రియాలు తన ఆధీనంలో ఉంటే అభిముఖ్యం కాని, వైముఖ్యం కాని తన చేతిలోనే ఉంటాయి కాని ఇంద్రియాలకి ఉండని స్థితి వస్తుంది. అంటే ఇంద్రియాల మీది పెత్తనం మనసు చేతిలో నుండి బుద్ధి చేతికి అప్పచెప్పటం జరుగుతుంది. అప్పుడు మనిషి తన పట్ల విధేయత ఉన్న తనలోని భాగాలు ఉన్నవాడు అవుతాడు. దీని వల్ల జీవుడు ప్రసన్నంగా ఉంటాడు. కదలని నీటిలో ఆకాశం, సూర్యుడు, చంద్రబింబం, నక్షత్రాలు మొదలైన శాశ్వత తత్వాలు యథాతథంగా ప్రతిబింబించినట్టురాగద్వేషాదుల చేత, ఇతరుల గురించి, వస్తువుల గురించి, అభిప్రాయాల చేత కలుషితం కాని మనసులో ఎదుటివారి యందున్న దైవీతత్వం ప్రతిబింబిస్తుంది. అదే ప్రసన్నమైన మనసు. దీనివల్ల దుఃఖానికి కారణాలైనవి అన్నీ పోతాయి. దుఃఖం పోతే మిగిలేది బుద్ధి. అదే తానై ఉండటం.

యోగస్థితి లేక పోతే బుద్ధి ఉండదు. బుద్ధి మనసుగా, ఇంద్రియాలుగా చెల్లా చెదురైపోతూ ఉంటుంది. చెదిరిన స్థితిలో, దానిలో ప్రతిబింబించే భగవత్తత్త్వం కూడా సమగ్రంగా ఉండదు. అలలున్న కోనేటిలో సూర్యుడి ప్రతిబింబంలాగా ముక్కలు ముక్కలుగా కనపడుతుంది. భగవన్మయమైన ప్రకృతి లేక వాతావరణం కల్లోలంగా ఉన్న మనసు మీద ప్రతిబింబించితే భగవంతుడుగా కాక వస్తువులుగా, కోరికలుగా, బంధుత్వాలుగా, శతృత్వాలుగా, సుఖ దుఃఖాలుగా కనపడుతుంది. కనుక దైవభావన ఉండదు. ఇంక శాంతి ఎట్లా ఉంటుంది? శాంతి లేని వాడికి సౌఖ్యం ఉండదు కదా..

దీనికి మంచి పోలిక చెపుతాడు శ్రీకృష్ణుడు. బాగా అర్థమై వంటపట్టటానికి, ఉప్పెన వచ్చినప్పుడు గాలి వాలుకి వెడుతున్న కెరటాలు ఎటు తీసుకెళ్తే నావ అటు వెళ్ళినట్టు.. ఇంద్రియాలు అనే అలల చేత కదపబడుతున్న ప్రజ్ఞ కూడా అవి తీసుకువెళ్ళిన తీరానికే చేరుతుంది. కానీ గమ్యం అది కాదు కదా. అనుకున్న గమ్యం చేరటానిక్ ప్రజ్ఞని బుద్ధితో యోగం చెయ్యాలి. యోగం అంటే కలయిక అని కదా అర్థం. అంటే ప్రజ్ఞని బుద్ధితో చేర్చాలి. ఇదే గొప్ప నేర్పు. ఈ నేర్పు లేకపోతే లక్ష్యం చేరలేము. అందుకే 'బుద్ధి నాశాత్ ప్రణశ్యతి' అని నశించకుండా ఉండే మార్గం తెలియజేశాడు జగద్గురువు శ్రీకృష్ణుడు..

## రోహిత్ మాటలు అప్పట్లో నమ్మలేదు.. ప్రపంచకప్‌లో అదే నన్ను మార్చింది: సంజూ శాంసన్

- టీ20 ప్రపంచకప్ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న సంజూ
- ఆరంభ మ్యాచుల్లో ఎంపిక చేయకపోవడంతో నిరాశకు గురైనట్లు వెల్లడి
- రోహిత్ ధైర్యం చెప్పినా నమ్మలేకపోయానన్న శాంసన్
- క్రికెట్ ఎందుకు ఆడుతున్నానో తనను తాను ప్రశ్నించుకున్నట్లు వెల్లడి
- అదే తనలో ఆత్మవిశ్వాసాన్ని నింపిందన్న సంజూ
- న్యూజిలాండ్ సిరీస్ పెద్ద గుణపాఠం నేర్పిందని వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్-2026లో తొలుత తుది జట్టులో చోటు దక్కకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యానని భారత వికెట్‌కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ వెల్లడించాడు. న్యూజిలాండ్‌తో సిరీస్‌లో విఫలమైన తర్వాత ఇషాన్ కిషన్ అద్భుతంగా రాణించడంతో తన ప్రపంచకప్ అవకాశాలు ముగిసిపోయాయని భావించినట్లు చెప్పాడు. ఆ సమయంలో రోహిత్ శర్మ ధైర్యం చెప్పినా తాను ఆ మాటలను నమ్మలేకపోయానని జియోస్టార్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపాడు. ప్రపంచకప్ ప్రారంభమైన తొలి నాలుగు, ఐదు రోజులు ఆ నిరాశ నుంచి బయటపడలేకపోయానని సంజూ చెప్పాడు. ఆ తర్వాత తన ఆలోచనా విధానాన్ని మార్చుకుని.. అసలు తాను క్రికెట్ ఎందుకు ఆడుతున్నానో తనను తాను ప్రశ్నించుకున్నానని వివరించాడు. అదే తనలో మళ్లీ ఆత్మవిశ్వాసాన్ని నింపిందని, మానసికంగా బలంగా మారేందుకు దోహదపడిందని పేర్కొన్నాడు.
వెస్టిండీస్‌తో జరిగిన కీలక మ్యాచ్‌కు ముందు మరింత మెరుగ్గా సిద్ధమయ్యానని సంజూ తెలిపాడు. ఆ మ్యాచ్‌లో ప్రతి షాట్ సహజంగానే వచ్చిందని, అది తన కెరీర్‌లో ప్రత్యేకమైన ఇన్నింగ్స్‌గా నిలిచిపోతుందని అన్నాడు. వికెట్లు పడుతుండటంతో సాధారణ ఆటతీరును మార్చుకుని పరిస్థితులకు అనుగుణంగా బ్యాటింగ్ చేశానని వివరించాడు. ఇక న్యూజిలాండ్ సిరీస్ తనకు పెద్ద గుణపాఠం నేర్పిందని సంజూ చెప్పాడు. ఎక్కువసేపు ప్రాక్టీస్ చేయడం కంటే మానసికంగా ప్రశాంతంగా ఉండటమే ముఖ్యమని తన భార్య చెప్పిన మాటలు అప్పుడే అర్థమయ్యాయని పేర్కొన్నాడు. తాను సాధించిన విజయాల్లో దేవుడి ఆశీర్వాదమే ఎక్కువని, ఆ ప్రపంచకప్ ఇన్నింగ్స్ జీవితాంతం గుర్తుండిపోతుందని సంజూ భావోద్వేగంగా చెప్పుకొచ్చాడు.

# గంభీర్ కూడా బాధ్యత తీసుకోవాల్సిందే.. టీమిండియా ఓటమిపై మాజీ కెప్టెన్ ఫైర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఓటమి తర్వాత టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, జట్టు యాజమాన్యంపై మాజీ కెప్టెన్ కృష్ణమాచారి శ్రీకాంత్ తీవ్ర విమర్శలు చేశారు. వరుసగా జట్టులో మార్పులు చేయడం, సరైన ప్రణాళిక లేకపోవడం వల్లే ఇలాంటి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. 2027 ప్రపంచకప్‌కు ఇలాగే సిద్ధమైతే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు.
ఇంగ్లండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను భారత్ 2-1తో కోల్పోయిన విషయం తెలిసిందే. దీనిపై తాజాగా శ్రీకాంత్ తన యూట్యూబ్ ఛానల్‌లో స్పందించారు. జింబాబ్వే, శ్రీలంక, వెస్టిండీస్‌లాంటి జట్లపై విజయాలు సాధిస్తేనే భారత జట్టు మళ్లీ ఫామ్‌లోకి వచ్చిందని చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. బలమైన జట్లపై గెలిచినప్పుడే అసలు ప్రమాణం తెలుస్తుందని పేర్కొన్నారు. టీమ్ మేనేజ్‌మెంట్‌తో పాటు గంభీర్ కూడా ఈ ఫలితాలకు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. వన్డే ప్రపంచకప్‌కు ముందు చాలా తక్కువ మ్యాచ్‌లు మాత్రమే ఉండటంతో ఇప్పుడైనా స్థిరమైన జట్టును తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు.లార్డ్స్ వన్డేలో బ్యాటింగ్ ఆర్డర్‌పైనా శ్రీకాంత్ అసంతృప్తి వ్యక్తం చేశారు. భారీ లక్ష్యాన్ని ఛేదించే సమయంలో కేఎల్ రాహుల్‌ను ఆరో స్థానంలో పంపడం అర్థంలేని నిర్ణయమన్నారు. రోహిత్ శర్మ ఔటైన వెంటనే విరాట్ కోహ్లీకి తోడుగా రాహుల్‌ను పంపాల్సిందని అభిప్రాయపడ్డారు. 2023 ప్రపంచకప్‌లో కోహ్లీతో కలిసి రాహుల్ కీలక ఇన్నింగ్స్‌లు ఆడిన విషయాన్ని గుర్తు చేశారు. మ్యాచ్ దాదాపు చేజారిపోయిన తర్వాత అతణ్ని క్రీజులోకి పంపడం వల్ల ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నించారు.

# రోహిత్, కోహ్లీలను జట్టు నుంచి తీయడం అసాధ్యం: అశ్విన్



- రోహిత్, కోహ్లీలను జట్టు నుంచి తొలగించడం దాదాపు అసాధ్యమన్న అశ్విన్
- వారి అద్భుతమైన రికార్డులు, అభిమానుల మద్దతే ఇందుకు కారణమని వెల్లడి
- బ్యాటర్లతో పోలిస్తే బౌలర్లను తొలగించడం సులభమని వ్యాఖ్య
- భవిష్యత్తులో బౌలర్లకు కూడా అలాంటి మద్దతు లభించాలని ఆకాంక్ష

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత జట్టులోని సీనియర్ స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను జట్టు నుంచి తొలగించడం దాదాపు అసాధ్యమని టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. వారి అద్భుతమైన ట్రాక్ రికార్డులు, అపారమైన అభిమాన గణమే ఇందుకు ప్రధాన కారణాలని ఆయన విశ్లేషించాడు.తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా అశ్విన్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఈ ఇద్దరు సీనియర్ ఆటగాళ్ల భవిష్యత్తుపై జరుగుతున్న చర్చపై ఆయన స్పందిస్తూ.. వన్డే ఫార్మాట్‌లో కొనసాగాలని రోహిత్, కోహ్లీ భావిస్తే, వారిని జట్టు నుంచి తప్పించడం అటు మేనేజ్‌మెంట్‌కు గానీ, ఇటు సెలెక్టర్లకు గానీ అంత సులభం కాదని పేర్కొన్నారు. లార్డ్స్ వేదికగా జరిగిన చివరి వన్డేలో రోహిత్ అజేయ సెంచరీతో (138) విమర్శలకు దీటైన సమాధానమిచ్చారని ఈ సందర్భంగా గుర్తుచేశాడు."ముందుగా వారికున్న అద్భుతమైన ట్రాక్ రికార్డును గమనించాలి. రోహిత్ వన్డేల్లో దాదాపు 12,000 పరుగులు సాధించారు. రెండోది, వారిద్దరూ అగ్రశ్రేణి స్టార్ బ్యాటర్లు. వారి ఆటను వీక్షించేందుకే లక్షలాది మంది అభిమానులు స్టేడియాలకు తరలివస్తారు. అటువంటి ఆటగాళ్లను జట్టు నుంచి తొలగిస్తే తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వస్తుంది," అని అశ్విన్ వివరించాడు.
అయితే, బ్యాటర్ల విషయంలో ఉన్న ఈ సానుకూల పరిస్థితి బౌలర్లకు ఉండదని అశ్విన్ పేర్కొన్నాడు. మహమ్మద్ షమీ, మహమ్మద్ సిరాజ్ వంటి స్టార్ బౌలర్లను జట్టు నుంచి తప్పించినప్పుడు, బ్యాటర్ల విషయంలో వచ్చినంతగా ప్రజా వ్యతిరేకత రాదని ఆయన అభిప్రాయపడ్డాడు. భవిష్యత్తులో బౌలర్లకు కూడా ఇదే స్థాయి అభిమాన మద్దతు లభించాలని, వారి ఎంపిక కూడా సెలెక్టర్లకు కష్టతరంగా మారాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపాడు.

# స్పిరిట్ క్రేజీ అప్ డేట్ ఏంటంటే?

రెబా మోనికా జాన్ యొక్క ఫ్యాషన్ అలలు సృష్టిస్తోంది






పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ - సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా -స్పిరిట్- తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాపై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో? చెప్పాల్సిన పనిలేదు. దీంతో సినిమా ఎప్పుడెప్పుడు? ప్రేక్షకుల ముందుకొస్తుందని ఆసక్తి అంతకంతకు పెరిగిపోతుంది.ఈ నేపథ్యంలో తాజాగా ఈ చిత్రం గురించి ఓ క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ 40 శాతం పూర్తయిందని సందీప్ రెడ్డి వంగా వెల్లడించారు. ఈ సినిమా షూటింగ్ ప్రక్రియ ఇప్పటికే వేగంగా కొనసాగుతోందని.. సినిమాలోని కీలకమైన సన్నివేశాలను, యాక్షన్ ఘట్టాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు. 40 శాతం షూటింగ్ పూర్తి కావడం అంటే? నిర్మాణ బృందం పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తోందనడానికి నిదర్శనం. ప్రభాస్ లుక్ ..క్యారెక్టరైజేషన్ విషయంలో సందీప్ తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ చిత్రంలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నారని రోజులుగా ప్రచారం జరుగుతోంది. సాధారణంగా సందీప్ సినిమాల్లో హీరోల పాత్రలు చాలా ఇంటెన్స్‌గా, ఎమోషనల్‌గా ఉంటాయి. ప్రభాస్ వంటి మాస్ ఇమేజ్ ఉన్న నటుడు ఎలాంటి పాత్రలో ఎలా కనిపించబోతున్నాడనేది ఫ్యాన్స్‌లో ఆసక్తిని కలిగిస్తోంది.
ఇప్పటికే పూర్తయిన 40 శాతం షూటింగ్‌లో ప్రభాస్ నటించిన సీన్లు చాలా పవర్‌ఫుల్‌గా వచ్చాయని చిత్ర వర్గాల నుంచి వినిపిస్తున్న మాట. సాంకేతికపరంగా స్పిరిట్ హాలీవుడ్ స్థాయి ప్రమాణాలతో రూపొందుతోందని తెలుస్తోంది. భారీ సెట్లు, అత్యాధునిక కెమెరా పనితనం , నేపథ్య సంగీతం సినిమాకు ప్రధాన బలంగా నిలవనున్నాయి. సందీప్ రెడ్డి వంగా ప్రతి సినిమాకు సంగీత దర్శకులతో ప్రత్యేకమైన శబ్దాలను రూపొందిస్తారు. ఈ చిత్రానికి కూడా ఆయన మ్యూజిక్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. మిగిలిన భాగం షూటింగ్ కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చిత్ర బృందం సిద్ధమైంది. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైన నాటి నుంచి ఇండియాలోనే వివిధ లోకేషన్లలో జరుగుతోంది.విదేశీ లోకేషన్ల వరకూ వెళ్లలేదు. ఈ నేపథ్యంలో 60 శాతం షూటింగ్ లో కొంత భాగం విదేశాల్లో జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. సాధారణంగా సందీప్ విదేశీ షూటింగ్ లకు పెద్దగా ప్రాధాన్యతనివ్వరు. వీలైనంత వరకూ ఇండియాలోనే చుట్టేస్తారు. -అర్జున్ రెడ్డి-, -యానిమల్- షూటింగ్ లు ఇండియాలోనే జరిగాయి. వాటిలో పాటలకు కూడా పెద్దగా ప్రాధాన్యత లేదు కాబట్టి విదేశీ లోకేషన్ల అవసరం పడలేదు. మరి -స్పిరిట్- విషయంలో విదేశీ లోకేషన్ల ఛాన్స్ ఎంత వరకూ తీసుకుంటారు? అన్నది తేలాల్సి ఉంది.

సుప్రీత వార్డ్‌రోబ్ మీకు కావాల్సినవన్నీ



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965